


2లో...

## మానవ హక్కుల రక్షణకు కృషి చేయాలి

**రాష్ట్ర పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఇశ్రత్ జహాన్**

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 11, డిసెంబర్ 2022 | 16 పేజీలు



2 లో..

## పంచాయతీలకు..
# ఊరట

**15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల**

నేరుగా పంచాయతీ ఖాతాల్లోకే కేంద్రం నిధులు
మండల వ్యాప్తంగా రూ.3,83,600 నేరుగా జమచేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** గత ఎనిమిది నెలలుగా నిధుల లేమితో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాల్లో ఏ అభివృద్ధి పనైనా సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరీ నిర్వహిస్తున్న సందర్భంలో కేంద్రం 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నిధులను ప్రయోగాత్మకంగా పంచాయతీలు కొత్తగా తీసిన ఖాతాలలో నేరుగా జమ చేసింది. ఈ నిర్ణయంతో పంచాయతీలకు కొంత ఊరట లభించింది. ఈ నిధులు సక్రమంగా వినియోగిస్తే త్వరలోనే మిగతావి కూడా విడుదల కానున్నాయి.

## ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు..
# ఎంసెట్ శిక్షణ

**ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ**

2లో...



**నడిగూడెం, ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఫీజులు చెల్లించే ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వ కళాశాలల పట్ల మొగ్గు చూపుతారు. ఇంటర్ బోర్డు కూడా ప్రతి ఏటా వినూత్న పద్దతుల అమలుకు శ్రీకారం చుడుతూ విద్యార్థుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తుంది. ప్రతి ఏటా కొన్ని కొత్త కోర్సులను కూడా ప్రవేశపెడుతుంది. ప్రధానంగా వృత్తి విద్యా కోర్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు మరో



అడుగు ముందుకేసి 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు ఎంసెట్‌లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయడంతో సైన్స్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ తరగతుల

## నేడు తిప్పన ప్రమాణస్వీకారం

**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి నేడు హైద్రాబాద్‌లోని నాంపల్లి రెడ్డిహిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ ఇండ్రస్టీస్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నందున కార్యక్రమానికి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని అలగడప ఎంపిటిసి వెలిశెట్టి వీరవేణి, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ అన్నారు. శనివారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఆర్ఎస్ఎస్ మండల సమన్వయకర్త గడగోజు ఏడుకొండలుతో కలిసి విలేకర్లతో వారు మాట్లాడుతూ 2001 నుండి 2008 వరకు టిఆర్ఎస్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అలుపెరగని పోరాటం చేసిన విజయసింహారెడ్డికి పదవీ దక్కడం అభినందనీయమన్నారు. ప్రజల మనిషిగా, గతంలో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా సేవలందించిన



విజయసింహారెడ్డి మరెన్నో పదవులు పొందాలని ఆశీస్తున్నామని, పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, సహకరించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## పంచాయతీలకు ఊరట

చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయతీలకు ఎన్ని నిధులు విడుదల అయ్యాయనే దానిపై ప్రభాతవార్త ప్రతినిధి ప్రత్యేక కథనం..

**ఏప్రిల్ నెల నుండి జమ కాలేదు....**

గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకొకసారి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తుంది. గత ఏప్రిల్ నుండి జమ కాకపోవడంతో రాష్ట్రం నుండి ప్రతి నెలా వచ్చేవి కూడా మూడు నెలలుగా అందకపోవడంతో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు నిర్వహణ భారమైంది. ఎనిమిది నెలల అనంతరం మంజూరు కావడంతో కొంత ఊరట లభించినట్లయింది. పంచాయతీలకు కేంద్రం విడుదల చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తే ఆర్థికశాఖ ద్వారా పంచాయతీ ఖాతాలో జమ అయ్యేవి. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా విడుదల చేయాలని ఆలోచన చేసింది. పంచాయతీలలో కొత్తగా బ్యాంకు ఖాతాలను తెరిపించింది. ఈ ఖాతాలకు ఇప్పుడు నిధులు విడుదల చేసింది.

**పంచాయతీల వారీగా ఖాతాలో జమ చేసిన నిధులు...**

మండలంలోని వెలిమినేడు గ్రామపంచాయతీకి రూ. 50647, గుండ్రాంపల్లి రూ.34,738, ఉరుమడ్ల రూ. 31,321, నేరడ రూ. 32,709, పెద్దకాపర్తి రూ. 29,910, చిన్నకాపర్తి రూ. 27,025, ఎలికట్టె రూ. 27641, వనిపాకల రూ. 22,876, వనిపాకల రూ. 22876, ఏపూర్ రూ. 21,641, తాళ్లవెల్లంల రూ. 19,851, వట్టిమర్తి రూ. 17786, సుంకెనపల్లి రూ. 15,898, పిట్టంపల్లి రూ. 13485, ఆరెగూడెం రూ. 12,578, పేరేపల్లి రూ. 10,830, బోయగుబ్బ రూ. 9691, వెంబావి రూ. 8598, బొంగోనిచెర్వు గ్రామానికి రూ. 5482 నేరుగా గ్రామపంచాయతీల ఖాతాల్లో జమ అయ్యాయి. ఇకపై నేరుగా ఈ ఖాతాల్లోకి నిధులు విడుతల వారీగా విడుదల కానున్నాయి.

**నిధులను ఎలా వినియోగించాలంటే...**

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ఆయా గ్రామపంచాయతీల్లో తాగు నీటి అవసరాలు, పారిశుద్య పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, విద్యుత్ మోటార్ల కొనుగోలుకు వినియోగించాల్సి ఉంటుంది. మొత్తం నిధుల్లో 50 శాతం అభివృద్ధి పనులకు, 25 శాతం తాగు నీటి సరఫరా, 25 శాతం నిధులు పారిశుద్యం కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**ఖాతాలు స్తంభించే భాదలుండవు ఇక....**

కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా ఆయా పంచాయతీ ఖాతాల్లో జమ చేస్తుండడంతో ఖాతాలు స్తంభించే భాదలు తీరనున్నాయి. గతంలో కేంద్రం నుండి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా వేరే అవసరాలకు వినియోగించుకునేది. పంచాయతీ ఖాతాలను మూడు, నాలుగు నెలల వరకు ఫ్రీజింగ్‌లో ఉంచేది. పంచాయతీలలో డబ్బులున్నా అవసరానికి వినియోగించుకోలేని పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం ఖాతాలను తెరిపించి నేరుగా జమ చేస్తుండడంతో ఆయా సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**త్వరగా పూర్తి మొత్తం జమ చేయాలి: అంతటి వెంకటేష్‌గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు**



ఇటీవల ప ంచాయితీ తెరిచిన ఖాతాలు సవ్యంగా ఉన్నాయా లేదా తెలుసుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి మొదటి విడతగా నిధులను జమ చేశారు. రావాల్సి న పూర్తి మొత్తం డబులను త్వరగా అందజేస్తే గ్రామాల్లోని ప్రజలకు మేలు చేసిన వారవుతారు. ఇప్పటికే గ్రామాల్లో విద్యుత్ బిల్లులు బకాయిపడి ఉన్నాయి. ట్రాక్టర్ బ్యాంకు రుణం, పారిశుద్య సిబ్బంది వేతనాలు చెల్లించడానికి కష్టమవుతుంది. ఒకటి, రెండు రోజుల్లో విడుదల చేయాలని కోరుతున్నాం.

**నేరుగా జమ చేయడం మంచి పరిణామం: కంచర్ల సునీత వెంకటరెడ్డి, సర్పంచ్ బోయగుబ్బ**



కేంద్ర ప్రభుత్వం నుండి పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా జమ చేయడం శుభపరిణామం. ఈ నిధులు మొత్తం విడుదల చేస్తే గ్రామాల్లోని ప్రజలకు మౌళిక వసతులు కల్పించడానికి అవకాశం ఉంటుంది. పంచాయతీల నిర్వహణ సజావుగా సాగుతుంది. రాష్ట్ర ప్రభుత ్వం ఇచ్చే నిధులను కూడా వెంటనే జమ చేయాలి. ఈ నిధులను ప్రభుత్వ నిబంధనలకు మేరకు ఖర్చు చేస్తాం.

**ప్రయోగాత్మకంగా కొత్త బ్యాంకు ఖాతాల్లో జమ: అల్లూరి పద్మ, మండల పంచాయతీ అధికారి, చిట్యాల**



పంచాయతీల్లో కొత్తగా తీసిన బ్యాంకు ఖాతాలన్నీ పీఎఫ్ఎంఎస్‌కు అనుసంధానం చేశారు. ఈ ఖాతాలన్నీ సవ్యంగా ఉన్నాయా లేదా అని తెలుసుకోవడానికి ప్రతి పంచాయతీకి కొని ్ర నిధులు జమ అయ్యాయి. త్వరలో పూర్తి మొత్తం రానున్నాయి. ఈ నిధులలో 50 శాతం తాగు నీరు, పారిశుద్య పనులకు, మరో 50 శాతం అభివృద్ధి పనులకు జీపీఎస్పీ ప్రకారం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

# రుణమాఫిలో ప్రభుత్వ జాప్యం

**ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాతలు**

**చండూరు,టౌన్,10,డిసెంబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతుల రుణాల మాఫి విషయంలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తీసుకున్న రుణానికి బ్యాంకర్లు ఏటాటా వడ్డీ కడుతూ వస్తున్నారు. రైతులు మాత్రం తాము తీసుకున్న అసలుతో పాటు వడ్డీ మాఫీఅవుతుందనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కాగా ప్రభుత్వం రైతుల రుణ మాఫీ విషయంలో జాప్యం చేస్తుండటంతో బ్యాంకుల్లో తీసుకున్న రుణాల వడ్డీలు పెరిగిపోయాయి. ఇదిలా ఉండగా రైతులు ఐకెపిలకు తమ ధాన్యాన్ని అమ్మడంతో వచ్చిన డబ్బులు వారివారి ఖాతాల్లో జమ అవుతుండగా, బ్యాంకర్లు ధాన్యం డబ్బులనురుణం కింద జమకట్టి బారువడ్డీ లెక్కలు చూపి రైతుల ఖాతాలను సీజ్ చేయడంతో పంటల పెట్టుబడికి డబ్బులు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు గతంలో వ్యవసాయానికి తెచ్చిన విత్తనాలు, ఎరువుల బాకీలు తీర్చాలని రైతులను ఆయా వ్యాపారులు ఒత్తిడి చేస్తుండటంతో చేతిలో డబ్బులు లేక , బ్యాంకుల నుండి డబ్బులను డ్రాచేసే పరిస్థితి లేకుండా ఉండటంతో పాటు ప్రభుత్వం రుణ మాఫీలో జాప్యం కారణంగా రైతులు ఆర్థిక ఒత్తిడిలకు గురికావల్సి వస్తుంది. అంతేకాకుండా ఎక్కడ అప్పు చేయాలో,కుటుంబ పోషణ, పిల్లల ఫీజులు ఏవిదంగా చెల్లించాలో అన్నదాతకు అంతుపట్టని పరిస్థితిగా మారింది. ప్రభుత్వం కనీసం లక్షరూపాయలు రుణ మాఫీ చేస్తే రైతుల సమస్యలు కొంతవరకు తీరే అవకాశం ఉందని, ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ చేయాలని రైతు సంఘాల నాయకలు డిమాండ్ చేస్తున్నారు.

# భువనగిరి జైలులో ఖైదీలకు న్యాయ చైతన్య సదస్సు

**భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సమితి ఆద్వర్యంలో శనివారం భువనగిరి జైలులోని ఖైదీలకు న్యాయచైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, ఖైదీలకు చట్ట పరిధిలో వారికి కల్పించబడిన హక్కుల గురించి తెలియపరిచి, హక్కుల సాధనకు కృషి మాత్రమే కాకుండా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను కూడా నిర్వర్తించటం బాధ్యత అని తెలిపారు. నేరం తెలిసి చేసిన,




తెలియకచేసిన నేరమే అని, అటువంటి నేరాలకు తావులే ఇవ్వకుండా మనుగడలో మార్పు రావటం కోసం జైలులో ఉంచటం జరుగుతుందని తెలిపారు. తిరిగి నేరాలకు పాల్పడకుండా జైలులో మగ్గకుండా, రాజ్యాంగం ఆపాదించిన హక్కులను సాధిస్తూ విధులను నిర్వర్తిస్తూ కుటుంబ సంక్షేమం, సత్ సమాజ స్థాపన, దేశ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. అలాగే జైలు పర్యవేక్షణాధికారి పూర్ణచందర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం నడుచుకోవటమే పౌరుడి విధి అని, తల్లి గర్భములో ఉన్నప్పటి నుండే హక్కులు కలి ్పంచబడ్డాయని అన్నారు. రాజ్యాంగం ఆపాదించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీపీ బెల్లం ఉమా జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

ఖమ్మం రూరల్ మండల ఎంపీపీ బెల్లం ఉమా వేణుగోపాల్ జన్మదిన వేడుకలను శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామాల్లో ప్రజలంతా ఓ చోటుకు చేరుకుని కేక్ కట్ చేసి ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని ఎంపీపీ ఇంటికి చేరకుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. ఎంపీపీ చేస్తున్న ప్రజా సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముత్యం కృష్ణారావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణోత్ మోహన్, తీర్థాల సర్పంచ్ తేజావత్ బాలు నాయక్, మానుకొండ శ్రీను, ఉదయ్, రవి, మంకెన నాగేశ్వరరావు, చుంచు జానకీ రాములు, అక్కెనపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహణకు అంతరాయం లేకుండా లీజర్ పీరియడ్‌లలో విద్యార్థులకు ఎంసెట్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చిలో థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఆ తరువాత రెండు, మూడు నెలల పాటు ఉచితంగా ఎంసెట్ శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వార్షిక పరీక్షలు పూర్తి అయిన తరువాత విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యంతో పాటు భోజన సదుపాయాలను కూడా కల్పించి శిక్షణ ఇవ్వనున్నారు. ఎంసెట్ శిక్షణకు ముందు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను గుర్తిస్తారు. సైన్స్ అధ్యాపకులు ఎంసెట్‌పై సదరు విద్యార్థులకు వివరిస్తారు. ముందుగానే ఎంసెట్ శిక్షణకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేస్తారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కళాశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అందుకు అనుగుణంగా బాలురు, బాలికలను ఎంపిక చేసి ఎంసెట్ శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ తరగతులను నిర్వహిస్తూనే మరో వైపు ఖాళీ సమయంలో ఎంసెట్ శిక్షణ ఇచ్చే విధంగా సైన్స్ అధ్యాపకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం కావడంతో హర్షాన్ని వ్యక్తం చేసు_న్నారు. ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకునే అవకాశం కలుగుతుంది.

# మానవ హక్కుల రక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

మానవ హక్కుల రక్షణకు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఇశ్రత్ జహాన్ కోరారు. శనివారం నేషనల్ హ్యూమన్‌రైట్స్ అండ్ సోషల్ జస్టిల్ కమీషన్ ఆద్వర్యంలో స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ హక్కులు మనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన విషయం మరువకూడదని ఆమె అన్నారు. అలాగే ఎవరికైనా అన్యాయం జరిగిన పోలీసులకు కానీ, నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో కానీ సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత ఐఖ్య వేధిక జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య మాట్లాడుతూ దేశంలో మానవహక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మానవహక్కుల సంఘం నాయకులను, ప్రొఫెసర్లను అభ్యుదయ రచయితలను జర్నలిస్టులను జైళ్ళలో పెడుతూ, మానవహక్కులను హరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హుమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇంతియాజ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి, హ్యూమన్‌రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇస్తియక్ అహ్మద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వెంకటేష్, సభ్యులు ఎర్ర భారతి, కళాశాల విద్యార్థులు సైఫానాజ్, భవాణి, బాలరాజు, అక్బర్, యామిని, రాజు, వైష్ణవి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నినాదాన్ని వాడుకున్న కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసంచేశాడు ధర్మార్జున్

*సూర్యాపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

భారత రాష్ట్ర సమితి అంటూ తన పార్టీ పేరు మార్పును గొప్పగా వర్ణిస్తున్న కెసిఆర్ తీరు ఓడమీద ఉన్నంత సేపు ఓడమల్లయ్య ఓడ దిగినంక బోడ మల్లయ్య అన్న చందంగా వుంది అని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ ఆన్నారు. నేడు జనసమితి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు తాను ఉన్నపార్టీ పట్టించుకోక పోతే పదవి ఇవ్వక పోతే ఒంటరిగా మిగిలిన కెసిఆర్ అప్పటికే ప్రజాసంఘాల నాయకత్వంలో సాగుతున్న తెలంగాణ ఉద్యమం అంది వచ్చిన వరం లా ఉపయోగించు కున్నాడు. చీమలు పెట్టిన పుట్టలో పాములు జొరబడ్డట్టు తెలంగాణ అస్తిత్వం కోసం సాగుతున్న తెలంగాణ ఉద్యమంలో జొరబడి అమరవీరుల త్యాగాలతో ముందుకు సాగుతున్న ఉద్యమాన్ని తన రాజకీయ లబ్ధికోసం



ఉపయోగించుకున్నాడు అని ధర్మార్జున్ విమర్శించారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమ ఎదుగుదలను తన రాజకీయ ఎదుగుదలకు ఉపయోగించుకున్నాడు. మిగతా ఉద్యమ శక్తులను నీరు గార్చినీడు . ఉద్యమ ఆకాంక్షల సాధన కు తనకు ఓటువేయాలని ప్రజలను నమ్మించి అధికారం చేజిక్కించుకొని తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను గాలికి వదిలేశాడని కాంట్రాక్టులు కమీషన్ లే లక్ష్యంగా పనిచేశాడు . ప్రజలను సంక్షేమ పథకాల భ్రమల్లోవుంచి తాను తన కుటుంబ,తన అనుచరులు మాత్రం పెద్దఎత్తున అవినీతి కి పాల్పడ్డారు అని ధర్మార్జున్ విమర్శించారు. తెలంగాణ మోడల్ అంటూ గొప్పలు పోతున్న టిఆర్ఎస్ నాయకులు అసలు ఆ మోడల్ ఏంటో బహిరంగ చర్చకు సిద్ధమా అని విమర్శించారు. తెలంగాణ మౌలిక అభివృద్ధిని పట్టించుకోని కెసిఆర్‌ను రాబోయే ఎన్నికల్లో నిలదీస్తారని భయం తో రాబోయే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మాత్రమే బిఆర్ఎస్ అంటూ కొత్త నాటకం ఆడుతున్నారని తనకు రాజకీయ భిక్ష పెట్టిన తెలంగాణ అస్తిత్వాన్ని వదులుకున్నాడు అని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాంద్ర మల్లయ్య యాదవ్ మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ లీగల్సెల్ జిల్లా కోకన్వీనర్ వీరేష్ నాయక్ యువజన సమితి రాష్ట్ర నాయకులు బొడ్డు శంకర్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా కో కన్వినర్ గోపి తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్సైగా నాగభూషణ రావు బాధ్యత స్వీకరణ

*మోతె, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



మండల నూతన ఎస్సైగా నాగభూషణ రావు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అందరు సహకరిస్తే అందు బాటులో ఉండి సేవలందిస్తామని తెలిపారు. మండలం లో శాంతిభద్రతల పరిరక్షణ కృషి చేస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేత

*మోతె, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన కొప్పుల రవి కుటుంబానికి శనివారం ఉర్లుగొండ గ్రామ పరిసర ప్రాంతాల్లో వైద్యం చేసే ఆర్ఎంపీలు కలసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం, మల్లికార్జున్ గారు, కాంపాటి శ్రీను ,100 కేజీల బియ్యం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లంజపల్లి శ్రీను, మునగాల రమేష్, లంజపల్లి ప్రభాకర్, బొల్లికొండ ఘాటేశ్వర్లు, చామకూరి మధు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ రెడ్డికి పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం హర్షణీయం

## బాణసంచాలు కాల్చి,స్వీట్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*సూర్యాపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచేలా కృషి చేస్తున్న పటేల్ రమేష్ రెడ్డికి శ్రమను గుర్తించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా పటేల్ ని నియమించడం హర్షణీయమని డీసీసీబి మాజీ చైర్మన్ ముదిరెడ్డి రమణారెడ్డి,కౌన్సిలర్ షఫీఉల్లాలు అన్నారు. శనివారం ఏఐసీసీ ప్రకటించిన జాబితాలో రాష్ట్ర పటేల్ రమేష్ రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ అభిమానులతో కలిసి శనివారం జిల్లా కేంద్రంలోని పటేల్ నివాసం వద్ద రాత్రి బాణసంచాలు పేల్చి,స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వారిరువురు మాట్లాడుతూ సూర్యాపేట నియోజక వర్గంతో పాటు జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడు పటేల్ అని,ఇటీవలి కాలంలో పార్టీ సభ్యత్వ నమోదులో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశంలోనూ, రాష్ట్రంలోనూ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పటేల్ పని చేస్తున్నాడని చెప్పారు. అందులో భాగంగానే సూర్యాపేట పట్టణంలో పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ముున్ముందు ఇదే ధోరణిలో నియోజకవర్గ వ్యాప్తంగా కూడా పాదయాత్ర చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు.పార్టీ కోసం అవిశ్రాంతంగా పని చేస్తున్న పటేల్ రమేష్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా చూడాలని ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామనే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్,వెలుగు వెంకన్న, నామ ప్రవీణ్,పిల్లల రమేష్ నాయుడు,యాట వెంకన్న, బద్దం విజయ్, శ్రీమాన్, మెరెడ్డి ఉపేందర్,పిల్లల సురేష్,లింగరాజు,గద్వాల ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



వాటర్ సర్వీసింగ్ సెంటర్‌లోని పని చేస్తున్న దుండిగల కిరణ్ (23) యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన హాలియా మున్సిపాలిటీలోని సాగర్ రోడ్డులోని వాటర్ సర్వీసింగ్ సెంటర్‌లో శనివారం మద్యాహ్నం చోటు చేసుకుంది. మృతుడు హాలియాలోని రాంచందర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. పోలీసుల కథనం ప్రకారం గత వారం రోజుల నుంచి సాగర్ రోడ్డులోని సాయినాథ సర్వీసింగ్ సెంటర్‌లో వర్కర్‌గా కిరణ్ పని చేస్తున్న క్రమంలో వాటర్ సర్వీసింగ్ చేస్తుండగా పైపుకు కరెంట్ సప్లై కావడంతో విద్యుత్ షాక్‌తో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కిరణ్‌కి గత 6 నెలల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్నాడు. అతని భార్య ఉమా ప్రసుత్తం గర్భవతి విషయం తెలుసుకున్న బంధవులు మృతదేహంతో వాటర్ సర్వీసింగ్ సెంటర్ వద్ద అందోళన నిర్వహించారు. కిరణ్ మృతితో ఇరు కుటుంబాల్లో విషాధచాయలు అలుముకున్నాయి. బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుని తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

## టీఎస్‌యుటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు

*సూర్యాపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ను వెంటనే విడుదల చేయాలని టీఎస యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేటలోని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు .తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మౌలిక వస్తువుల కల్పనకై ప్రారంభించిన మన ఊరు మనబడి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ,రాబోయే విద్యా




సంవత్సరంలో పాఠ్యపుస్తకాలను ,ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలని, మధ్యాహ్న భోజనం తయారు చేసే కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గౌరవ వేతనం పెంచేలా చర్యలు తీసుకోవాలని ,అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చే మొత్తాన్ని పెంచాలని ,ప్రభుత్వాన్ని కోరారు .సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ,నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని సూచించారు. బదిలీలు పదోన్నతులు పూర్తి చేసి మిగిలిన ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శి ఎస్కె సయ్యద్ ,ఎం వెంకన్న ,ఆర్ దామోదర్ ,బీ పాపిరెడ్డి, ఎన్ నాగేశ్వరరావు, వి రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

*మద్దిరాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గోరంట్ల గ్రామ శివారులో ఆత్మకూరు ఎస్ మండలానికి చెందిన భాష పొంగు సత్యం దంపతులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న తప్పించబోయే కింద పడిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఎస్సై నర్సింగ వెంకన్న సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు.



# రైతులు అప్రమత్తంగా ఉండాలి

## పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి

*దేవరకొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

వాతావరణంలో ఏర్పడిన పెనుమార్పుల కారణంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున దేవరకొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొండ భీమనపల్లి, తెలుగుపల్లి, గాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన రైతులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు, రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తేమశాతం ఆధారంగా కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తామన్నారు, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు, ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యంపై కవర్స్ కప్పుకోవాలని చైర్మన్ రైతులను కోరారు, రైతులందరూ ఒకరికొకరు సహాయం చేసుకుని దాన్యం కాపాడుకోవాలని సిబ్బంది వారు కూడా రైతులకు సహకరించి దానాన్ని కాపాడుకోవాలని కోరారు, ప్రస్తుత పరిస్థితులలో వరి పంటను కోయకుండా ఉండాలని, ఇప్పటికే కోసిన పంటను తడవకుండా జాగ్రత్త పడాలని పేర్కొన్నారు, దాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం వెంటనే నగదు జమ చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులు అన్ని రకాల ధ్రువపత్రాలు తీసుకురావాలన్నారు,



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకుని వెళ్లాలి

## -ప్రజా గోష బిజెపి భరోసా యాత్రలో నాయకులు



మాడ్గులపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకుని వెళ్లి బిజెపిని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బిజెపి నల్లగొండ పార్లమెంట్, కన్వీనర్ బండారు ప్రసాద్ పిలుపునిచ్చారు. బిజెపి నాయకుడు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ చేపట్టిన ప్రజా గోష బిజెపి భరోసా యాత్ర బైక్ ర్యాలీ శనివారం నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండల కేంద్రంతో పాటు కొత్తగూడెం గ్రామాలలో బైక్‌ర్యాలీ రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో అధికారం చేపట్టిన కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొకి కుటుంబ పాలన కొనసాగిస్తూ సంపన్న రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మారిచంద న్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న పథకాలకు పేరుమార్చి తనవిగా చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమి లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు తోనే సాధ్య పడుతుందన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బలమైన శక్తిగా మార్చాల్సిన గురుతర బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు వీరెల్లి చంద్రశేఖర్, అసెంబ్లీ ఇన్‌చారీ దాయం భూపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఎల్ఆర్

వేములపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన జూలకంటి వెంకన్న మృతి చెందగా విషయం తెలుసుకున్న సామాజిక వేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈశ్వరబంధం మిర్యాలగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి నేతృత్వంలో బిఎల్ఆర్ బ్రదర్స్ నిర్వహించే ఈశ్వరబంధం కార్యక్రమంలో భాగంగా శనివారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి జూలకంటి వెంకన్న మృతి చెందగా మృతుని అంత్యక్రియలకు హాజరైన బంధుమిత్రులకు, స్థానికులకు భోజనాలు ఏర్పాటు చేయగా, స్థానిక నాయకులు పంపిణీ చేశారు.

# కట్టంగూర్ టిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

## కండువాలు కప్పిన ఎమ్మెల్యే చిరుమర్తి



కట్టంగూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

టిఆర్ఎస్‌లో చేరిన వారికి సరైన గుర్తింపు ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఈమేరకు మండలకేంద్రానికి చెందిన పలువురు కార్యకర్తలు యువనేత, మాజీ వార్డుసభ్యులు దాసరి ప్రవీణ్‌తోపాటు పలువురు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ టిఆర్ఎస్‌లో యువతకు టీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. యువతకు అండగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఉన్నారన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రాష్ట్రంలో, నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున టిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్, ఉపసర్పంచి అంతటి శ్రీను, బొల్లెద్దు యాదయ్య, నోముల వెంకటేశ్వర్లు, గోగు బాలసైదులు, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య పాల్గొన్నారు.

# విజయసింహారెడ్డిని సన్మానించిన పాములపాడు నాయకులు

మాడ్గులపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌గా నియమితులైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి శనివారం మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి, భారతీయ రాష్ట్ర సమితి గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, ప్రధాన కార్యదర్శి మామిడి సైదులు, మాజీ సర్పంచ్ చింతచెర్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 21వ మండల మహా పడిపూజ కార్యక్రమం శనివారం తెల్లవారు ఝామునే అభిషేకములు మరియు ప్రత్యేక పూజా .కార్యక్రమలతో ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం పంచ వాయిద్యాలతో ఊరేగింపుగా స్వామి వారి నగర సంకీర్తన కార్యక్రమం పట్టణంలోని పలు వీధులలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప మాలాధరులు భారీ సంఖ్యలో నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప భజనలు చేస్తూ సాగారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకములు నిర్వహించారు. కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని భక్తులతో పాటు నగర సంకీర్తన చేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి, రమణ గురుస్వామి, మండల అయ్యప్ప మాలాధరులు, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లావణ్య కుటుంబానికి పరామర్శ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలంలోని యడవెల్లి గ్రామంలో సామ సత్తిరెడ్డి కోడలు లావణ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట గడ్డం పశుపతి, పుల్లెంల అచ్చాలు, మట్టిపల్లి శ్రీను, గాయం శ్యాం సుందర్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి, బింగి కొండయ్య, వేముల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ను పదవి నుండి తొలగించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



ఒక గ్రామ ప్రథమ పౌరునిగా ప్రజల నుండి ఎన్నుకోబడిన సర్పంచ్ చేసిన హేయమైన చర్యకు పాల్పడిన అధికార పార్టీ నాయకుడిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్. మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన దళితుల పై సర్పంచ్ విచక్షణ రహితంగా చేసిన చెప్పులతో దాడిని ఖండించారు. శనివారం బాధితులను వారు కలిసి దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమానుష చర్యను పరిగణలోకి తీసుకుని నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డా॥చెరుకు సుధాకర్, కొండేటి మల్లయ్య, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎం.ఏ.సలీం, ఆదిమల్ల శంకర్ తదితరులు ఉన్నారు.

# రిజిస్ట్రార్‌కు విసి పరామర్శ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



కట్టంగూరు మండలం ఇనుపాముల వద్ద రోడ్డు ప్రమా దంలో గాయపడి నార్కట్ పల్లి కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పొట్టి శ్రీ రాములు తెలుగు యునివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.రమేష్‌ను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తంగెడ కిషన్ రావు ఆస్పత్రిలో పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన కారణాలనుఅ డిగి తెలుసుకుని అండగా ఉంటామని ధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో ప్రొఫెసర్లు మనిరత్నం నాయుడు, వెంకటరామయ్య, జూలూరు సోమయ్య, డా॥నమశ్శివాయ, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# దళితుడిని చెప్పుతో కొట్టిన సర్పంచ్‌ని శిక్షించాలి - బిఎస్పీ




నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన దళిత వికలాంగుడిపై అధికార పార్టీకి చెందిన అగ్రకుల సర్పంచ్ చెప్పుతో విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ దాడికి పాల్పడిన సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జిలు కట్ల జగన్నాథం, ఉదరి నర్సింహ్మా, ఆదిమల్ల గోవర్ధన్, ఉదరి సైదులు, కత్తుల కాన్షిరాం, గ్యార మారయ్య, పోకల ఎల్జిబత్, కొవ్వూరి రంజిత్, మేడి ప్రియదర్శిని, గద్దపాటి రమేశ్, పావిరాల నర్సింహ్మా, ఇంద్రకంటి లవకుమార్, చుక్క పూజిత, మేడి సంతోష్, చిరుమర్తి సైదులు, చింత లక్ష్మణ్, మేడి వాసుదేవ్, బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నదానం



*చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం డా॥సుమన్ కళ్యాణ్ కన్నెస్వామి మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా॥మల్లికార్జున్‌రావు, డా॥మోదుగు శివప్రసాద్‌రెడ్డి, డా॥శ్రీనివాస్ ప్రసాద్, డా॥వీరన్న, డా॥వర్కాల పాండురంగం, డా॥చింతకింది కాటంరాజు, డా॥వెంకటేశ్వర్‌రావు, డా॥అలివేలు, ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉప్పు ఆంజనేయులు, జెల్లా మురళి, ఉష్కాగుల నాగరాజు, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, బోరెం రాజశేఖర్, గంట నాగరాజు, లోడె మల్లేశం, బొబ్బిళ్ల సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శ్రీశైలం, సుక్క సుదర్శన్, ఆలయ అర్చకులు ఓంకారశాస్త్రి తదితరులున్నారు.

బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం 29వ రోజు వీరమల్ల శ్రీను-రజిని దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, సుంకరి జంగయ్య, జోర్క నాగేష్, దేశగోని రాజు, ఐతగోని శ్రీను, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.

# సాగర్‌లో ఘనంగా స్థాపన దినోత్సవం

*నాగార్జునసాగర్, ప్రభాతవార్త:*

భారతదేశంలో హరిత విప్లవాని న్న సాధించడం కోసం ప్రారంభించబడిన ఆధునిక దేవాలయంగా పిలువబడే భారీ నీటిపారుదల ప్రాజెక్టులలో నాగార్జునసాగర్ డ్యాం అత్యంత ప్రాచీనమైనది. భారత దేశంలోని తొలి బహుళార్ధక ప్రాజెక్టు మొదటిదని ఎన్ఎస్‌పిఈఈ మల్లికార్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలవిద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులలో డ్యాం మొదటి స్థానంలో ఉంటుందన్నారు. శనివారం డ్యాం శంకుస్థాపన చేసి 67ఏళ్లు పూర్తి చేసుకుని 68వ ఏటా అడుగుపెడుతున్న సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ నెహ్రూ శంకుస్థాపన చేసిన స్తూపం వద్ద పూలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నేటితో 68 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక కార్యక్రమంలో శనివారం



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జడ్పిటిసి గోపిరెడ్డి, డ్యాం ఈఈ, డ్యాం ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, రైట్‌బ్యాంక్ ఎస్ఐ, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణలో పైలాన్‌కాలనీ పిల్లర్ స్తూపం సమీపంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 68 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థూపానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, డ్యాం ఈఈ, డ్యాంఆర్ఐ భాస్కర్‌రెడ్డి , ఎస్ఐ విజయ్‌కుమార్, డ్యాంకు సంబందించిన సిబ్బంది, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ చైర్మన్‌గా ఇడం కైలాసం




*చండూరు/గట్టుప్పల్ ,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ గ్రామంలో నూతనంగాఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్

గట్టుప్పల్ పాలకవర్గం శనివారం గ్రామంలోని రైతు వేదిక నందు చార్డెడ్ చైర్మన్‌గా ఇడం కైలాసం నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ డి. సారిలు, ఎండి, ముక్తసా,కార్యదర్శిగా భీమగాని జంగయ్య,

ట్రెజరర్‌గా సింగిరికొండ పురుషోత్తంలు ఎన్నికయ్యారు.శనివారం గవర్నర్ తీగల మోహన్‌రావు,జెఏటి ఏరియా లీడర్ జగిని భీమయ్య,

లయన్స్ క్లబ్ నల్లగొండ చైరమన్ చెరిపల్లి నరసింహలు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ మోహన్‌రావు మాట్లాడుతూ ఈ రోజు నూతనంగా గట్టుప్పల్ మండలంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు కావడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. జగిని భీమయ్య మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా సేవ అందించడం ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఇడం కైలాసం మాట్లాడుతూ మనమంతా కలిసి సేవా దృక్పదంతో ప్రజలకు, బాధితులకు సేవ చేయాలని, మన సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యకక్రమంలో లయన్స్ పెద్దలు కెవి.ప్రసాద్, రవీంద్రరావు, సాగర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, కరుణాకర్, గోపిక జిల్లా దశరథ, చరిపెల్లి కృష్ణయ్య, మల్లిఖార్జున్, అమరేందర్, యాదయ్య, శంకర్, నరేందర్, అశోక్; తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



*కేతేపల్లి ,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 19వ మహాసభలు ఈనెల 19,20తారీఖులలో కట్టంగూరు మండల కేంద్రంలో జరుగనన్నట్లు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు పిలుపునిచ్చారు.శనివారం కేతేపల్లిమండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలవల్ల సామాన్యప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు మూడుపూటలా తినలేని పరిస్థితి దాపురించిందన్నారు.ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని అన్నారు. ఉపాధి హామిలో 200 దినాలు పని కల్పిస్తూ కనీసవేతనం 6వందలు ఇవ్వాలని, 55సంవత్సరాలునిండిన కార్మికులకు పెన్షన్, డబుల్‌బె డ్రూం ఇండ్లు, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక వ్యవసాయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్థు,మారయ , మండల ఉపాధ్యక్షులు వీరబబోయిన సవుడయ్య, వీరమబోయిన పల్లయ్య, ఉప్పల ఉపేందర్, కోదాటి రవితేజ, చెరువుపల్లి లింగయ్య, లూవిజు చింతపల్లి శిరీష, మంగయ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత జీవనంతోనే నిజమైన అభివృద్ధి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మానవులకు స్వేచ్ఛాయుత జీవనంతోనే నిజమైన అభివృద్ధి జరుగుతుందని ప్రియదర్శినీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌మట్టపల్లి రవీందర్ అన్నారు. శనివారం కళాశాలలో అంతరా జ తీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో మానవ హక్కుల ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. హకు క్కలు అందుబాటులోకి వచి ్చనప్పుడే నిజమైన స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం లభిసు ్తందన్నారు.హక్కులు అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అనంతరం సిరి డెంటల్ కేర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ ్వరి, అదా ్యపకులు సిహెచ్.సత్యనారాయణ, నాగేశ్వరరావు, రజనికుమార్, రమేష్, శిరీష, శ్రావణి, సోని, విదా ్యర్థినీ, విద్యార్థులు పాలో ్గన్నారు.

## షర్మిల అరెస్టును నిరసిస్తూ వైఎస్సార్‌సిపి రాస్తారోకో



*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల అక్రమ అరెస్ ్టకు నిరసనగా శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఇందిరాసెంటర్‌లో వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షులు జెవిఆర్ ఆదేశాల మేరకు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎసా ్సఆర్‌సిపి మండల అధ్యక్షులు సుతారి శ్రీనివాస్‌రావు, మండల రైతు సంఘం అధ్యక్షులు మర్రి రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వైఎస్.షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం, అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపి నాయకులు రామకృష్ణారెడ్డి, రామిశెట్టి మురళి, యూత్ ప్రెసిడెంట్ ఠాగూర్, యశోద, ఝాన్సీ, రాధ, సక్కుబాయి, భవాని, గోపి పాల్గొన్నారు.

## గుండెపోటుతో మట్టపల్లి మృతి



*హుజూర్‌నగర్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

పట్టణంలోని 1వ వార్డుకు జంగాలగూడెంకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంజాయి మట్టపల్లి శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ మట్టపల్లి భౌతికదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చైర్‌పర్సన్ అర్చన రవి రూ.5 వేల ఆర్ధిక సాయం మట్టపల్లి కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్, గూడెపు దీప,బాలు, కొమరయ ్య తదితరులు పాల్గొనా ్నరు.

## మరో పోరాటానికి సిద్దంగా ఉండాలి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జా సైదులు కో రారు. ఆయన శనివారం నేరేడుచర్లలో ఎమ్మార్ ్పఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నూతన గ్రామ కమిటీల నిరా ్మణం చేయాలని, జనవరి 6వ తారీఖున జరగబోయే జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ ఎడవెల్లి చంద్రయ్య, ఇంజమూరి పున్నయ్య, పాతకోటి అర్జున్, గజగంటి సుదర్శన్, బి.సైదులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్

*కేతేపల్లి ,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.ే మండలానికి చెందిన 26మంది అనారోగ్య బాధితులకు 7లక్షల 50వేల సిఎంఆర్ఎఫ్‌చెక్కులను శనివారం ఆయన పంపిణి చేశారు. మండలానికి చెందిన 10మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలి

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలని రాష్ట్ర జర్నలిస్టుల సంఘం నాయకులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పిఎల్.స్వామి, అలకా సైదిరెడ్డిలు డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా అసంఘటితరంగ కార్మికులకు ఇఎస్ఐ హెల్త్ కార్డు వర్తింపు చేస్తామని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మానుకొండ రాంరెడ్డి, పారేపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్‌ను ఓడించాలి



*మట్టంపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికలలో యువత ఓడించాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్‌గౌడ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఎంపి ఉత్తమ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తెల్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏరాటు చేసిన కాంగ్రెస్‌యువజన సంఘం సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రతి ఎన్నికలో గెలుస్తుందని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వచ్చేఎన్నికలలో బిఆర్ఎస్‌ను ఓడించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలి జానకిరాములు, ధరావత్ నర్సింహ, మామిడి సైదయ్య, దగ్గుపాటి మహేష్, ఆశీర్వాదం, నాగుల్‌మీరా, సిద్దు, నాగరాజు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మటపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10ః** కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని వారి సంక్షేమానికి కృషి చేస్తుందని అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియా కు చెందిన పార్టీ కార్యకర్త పోలే రంగనాథ్ చనిపోవడంతో అతని భార్యే సంపూర్ణకు 2 లక్షల రూపాయల చెక్కులను అందజేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు 2 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కుందూరు రఘు

## చేపపిల్లలను నీటిలోకి వదిలిన ఎంపిపి



*కేతేపల్లి ,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

తుంగతుర్తిలో చెపపిల్లలను నిలువ చేసే నిమిత్తం వాటిని శనివారం మత్స్యశాఖ అధికారులు ప్రజాపతినిధలతో కలిసి నీటిలో వదిలారు. ఈ కార్యక్రమంలో ఫిషర్స్ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, జెడ్‌పిటిసి స్వర్ణలత సురేష్, ఎంపిటిసి సూదిని సంధ్య, ఫీల్డ్ ఆఫీసర్ ప్రియాంక, స్టాఫ్ రేణుక,అలీ, రఘురాం, సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థికి ఆర్థిక సహాయం



*చండూరు,రూరల్,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

మండలంలోని గుండ్రేంపల్లి గ్రామానికి చెందిన భూతరాజు కుమార్తె భూతరాజు శివలక్ష్మి ఆదిలాబాద్‌లో హార్టికల్చర్ డిప్లొమా పూర్తిచేసి బిఎస్సీ హార్టికల్చర్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర7వ ర్యాంకు సాధించి శ్రీకొండాలక్ష్మణ్ బాపూజి యూనివర్సిటీలో సీటు సాధించింది.కాగా వారిది నిరుపేద కుటుంబంకావడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితులతో ఉన్నత చదువు ఆగిపోతుందేమోనని బాధపడుతున్న తరుణంలో వార్తాపత్రికలో వచ్చిన ఆమె కథనానికి స్పందించిన కస్తూరిఫౌండేషన్ చైర్మన్ శ్రీకస్తూరి చరణ్ ఫౌండేషన్ సభ్యుని ద్వారా 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాల ఫీజునిమిత్తం అందజేశారు.ఈ సందర్భంగా వారు శ్రీకస్తూరి చరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెసర్ల హరీష్, కారింగు సాయి, పటేల్ల వెంకన్న, సీతారాములు,అంజయ్య, సోమేష్,తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న త్రాగు నీరు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయం సమీపంలో ఉన్న మంచినీటి ట్యాంక్ నుండి నీరు వృధాగా పోతుంది. ఈ ట్యాంక్‌లో నీరు నిండి పై నుండి గంటల కొద్దీ ప్రతినిత్యం నీరు వృధాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. నీరు వృధాగా పోవడం వలన గృహస్థులకు ఉపయోగపడకపోవడమే గాకుండా రహదారిపై నుండి ప్రవహిస్తుండటంతో ఆలయానికి వెళ్లే భక్తులతో పాటు రైతులు, పాదాచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీరు వృధా పోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దాచారానికి బిటి రోడ్డు వేయకపోతే పాదయాత్ర చేస్తా

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలకేంద్రం నుండి దాచారం గ్రామానికి బిటి రోడ్డు వెంటనే నిర్మాణం చేయకపోతే పాదయాత్ర చేస్తానని నేరేడుచర్ల మండల బిజెపి అధ్యక్షుడు పార్ధనబోయిన విజయ్‌కుమార్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఫ్యాక్టరీల నుండి వస్తున్న మినరల్ ఫండ్‌ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి వేరే ప్రాంతాలకు మళ్లిస్తున్నారని అన్నారు. నేరేడుచర్ల మండలంలో ప్రధాన రహదారి ఇది పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందాపురం, దాచారం గ్రామాలను కలుపుతుందని వెంటనే దీని నిర్మాణం చేపట్టాల ని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది. మినరల్ ఫండ్ నిధులను సూర్యాపేట ట్రెజరీలో నిలవ చేసి విడుదల చేయడం లేదన్నారు. ఈ కార్య క్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు పల్లెపంగ వీరబాబు, నంద్యాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్, కార్యదర్శి గొడ్డేటి పవన్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు సతీష్, సోషల్ మీడియా అధ్యక్షులు పుల్లెంల సైదులు, నాయకులు పంగ వెంకన్న, కీసర పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



*నల్లగొండటౌన్ ,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

పట్టణంలోని 6వ వార్డు ఏఆర్ నగర్‌కు చెందిన తలారి రాములు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. శనివారంరాములు దశదిన కర్మ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ , ఎర్‌కెఎస్ ఫౌండేషన్‌చైర్మన్ 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్, రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి,ఎల్లవేళలా అండగా ఉంటానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తన్నీరు శివ,ఇదుల వెంకటేశం, పోలేపల్లి ఆంజనేయులు,శివులు, తదితరులు ఉన్నారు. అనంతరం మర్రిగూడెం మండలానికి చెందిన బైరి యాదగిరి హార్ట్‌ఎటాక్‌తో మరణించగా, శనివారం ఆయన దశదిన కర్మ

సందర్భంగా కుటంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వడ్లపల్లి సుదాకర్ రెడ్డి బైరి రమేష్,బైరి మల్లేష్,బైరి వెంకన్న,నందు, తదితరలు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పేరు మార్చి రాష్ట్రాన్నివని చెప్పుకోవడం సిగ్గుచేటు

*పెద్దవూర, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అమలు చేయనున్న కంటి వెలుగు కార్యక్రమం కేంద్రానికి చెందిన జాతీయ అంధత్వ నిర్మూలన పథకం బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం కార్యక్రమానికి పేరుమార్చి, అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ పథకంగా ప్రకటించుకోవడం సిగ్గుచేటు అని బిజెపి నాయకురాలు కంకణాల నివేదిత అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సొమ్ము కేంద్రానిది, సోకు టీఆర్ఎస్ పార్టీదన్నారు. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2018లో నిర్వహించిన కంటి వెలుగు పేరుతో నిర్వహించిన కంటి స్క్రీనింగ్‌లో నాణ్యత లోపాలు ఉండటమే గాక అందరికి కంటి అద్దాలు ఇవ్వలేక పోవడం శోచనీయమన్నారు. ఒక్కరికి కూడా కంటి ఆపరేషన్లు చేయలేదు, ఏ ఒక్కరికి కూడా కంటి చూపు రాష్ట్రం అమలు చేస్తున్న కార్యక్రమం ద్వారా బాగు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులచే అమలు చేస్తున్న ఈ పథకాన్ని ఎన్నికల ప్రచార పథకంగా కాకుండా నిత్యం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కంటి వైద్యసేవలు అందేలా చేసి ప్రజలకు న్యాయం కలిగేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం సంబందించిన ప్రచార కార్యక్రమాలల్లో ప్రధాని ఫోటో తప్పనిసరిగా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

*మేళ్ళచెరువు డిసెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, సహస్ర నామార్చనలు, పంచామృతాభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని లక్ష్మినర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శక్తి సామర్థ్యాలను ప్రదర్శించినందుకు మైదానం అన్ని విధాలుగా సానుకూలం

## -జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

శనివారం, సోమవారం ప్రత్యేకంగా మహిళా అభ్యర్థుల శరీరక దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తుండగా, మహిళ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మూడో రోజు మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు, షాట్ పుట్ లాంగ్ జంప్ లాంటి అంశాలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శనివారం 873 మహిళా అభ్యర్థులు రావాల్సి ఉండగా 734 మహిళా అభ్యర్థులు హాజరై 482 అభ్యర్థులు అన్ని అంశాల పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది తుది పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మహిళ అభ్యర్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మహిళా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు, ఎస్సైలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బందోబస్తును నిర్వహించినట్లు సోమవారం కూడా ఇదేవిధంగా మహిళా సిబ్బంది ద్వారా పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ రోజు పరీక్షలు నిర్వహించిన వారిలో అడిషనల్ ఎస్పీలు సి సమయ్ జాన్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఆర్ వెంకటేశ్వరనఉల, డీఎస్పీలు ఉమేందర్, ఎస్ ఎస్‌వి వెంకటేశ్వర్‌రావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, జిల్లా సీఐలు, ఆర్ఐలు మహిళ ఎస్సైలు,ఎస్సైలు, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ ట్రాఫిక్, కమ్యూనికేషన్ అధికారులు పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉంది

## -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని, విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేలా మేధస్సుకు పదును పెట్టాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. జిల్లా కేంద్రంలోని కాన్వెంట్



హై స్కూల్‌లో జరుగుతున్న యాభైవ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసి కార్యక్రమంలో అతిథులు వారికి దిశా నిర్దేశం చేశారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సైన్స్ ఫేర్‌లో భాగంగా దా దాపు ఆరు వందల మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థి దశ నుంచే ఆసక్తి పెంపొందించుకొని నూతన ఆవిష్కర ణలకు శ్రీకారం చుట్టాలన్నారు. దేశ భవిత తరగతి గదిలోనే ఉందన్న ఆయన విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాం క్షించారు. ఈకార్యక్రమంలో డీఈఓ ప్రణీత, డీఎస్ఓ రఘురమణ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భరంపూర్ కొండపైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు దర్శించుకున్నారు. శనివారం తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామ శివారులో గల కొండపై వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాలకన్న అన్నదాన గొప్పదని స్వామివారి ఆలయంలో ఈ రోజు అన్నదానం పెట్టడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దేవాలయ అభివృద్ధికి నావంతుగా ఎల్లప్పుడు కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాసరెడ్డి, అబ్దుల్లా, సునీతారెడ్డి, ఎంపీటీసీ చంటి, ప్రకాష్, గంగాధర్, శాస్త్రీ, మల్లేష్, సత్యనారాయణ, జాదవ్, మహేష్, గజానంద్, మున్న, స్వామి, వినోద్ పాల్గొన్నారు,.



# డాక్టర్ ఎల్లల దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థుల, యువకుల, నిరుద్యోగుల, కార్మికుల, కర్షకుల, మహిళల హక్కులకై నిరంతరం పోరాడుతున్న యువనేత, తెలంగాణ రాష్ట్ర మలిదశ



ఉద్యమానికి ఓయూ కేంద్రంగా నాయకత్వం వహించి విద్యార్థి చైతన్య రథసారథి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఆదిలాబాద్ ముద్దుబిడ్డ యువ నేత ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్లల దత్తాత్రేయ ఉన్నత విద్యావంతుడు టీవీ డిబెట్స్ స్పెషల్ ఆయన నిరంతరం పోరాటం వల్ల నేడు ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలవుతున్నాయి. దత్తాత్రేయ స్నేహితులు ఉద్యోగులు ప్రజాప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన శుభాకాంక్షలను సోషల్ మీడియాలలో హోరెత్తించారు. పలు సంఘాల వారు యువకులు విద్యార్థులు పలువురు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా జాతీయ మానవ హక్కుల దినోత్సవం

సిరికొండ, ప్రభాతవార్త:



మండలంలోని పొన్న గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా అధ్యక్షులు అత్తి సంజీవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పిల్లలు, మహిళలు హక్కుల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలను నడపొద్దు

మరిపెడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనిచో అట్టి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించవద్దన్నారు. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. ఒకవేళ నడిపినచో అట్టి వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. వారి వెంట పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులుగా భరత్‌చందర్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

నెల్లికుదురు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మహాబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ( డిసిసి ) అధ్యక్షులుగా 2వ సారి ఏఐసిసి భరత్‌చందర్‌రెడ్డిని నియామకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో



విలేకరులతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ పార్టీకోసం తీవ్ర కృషిచేస్తున్న జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి 2వ సారి జిల్లా అధ్యక్షులు నియామకం కావడంతో పాటు, యువనాయకులు వెన్నం శ్రీకాంత్‌రెడ్డికి పిసిసి కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడంతో జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం రానుంది,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించనుందన్నారు.

# బండిసంజయ్ పాదయాత్ర విజయవంతం కావడంతో అభినందనలు తెలిపిన నిర్మల్ బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బండి సంజయ్ 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతం కావడంతో భారతీయ జనతాపార్టీ నాయకులు, యాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్‌రెడ్డిని, నిర్మల్ నియోజకవర్గ పాదయాత్ర ఇంచార్జిగా ఉన్న పెద్దోళ్ల గంగారెడ్డిలను బండి సంజయ్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామరాజేశ్వర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అంజికుమార్‌రెడ్డి, అప్పాల గణేష్ చక్రవర్తి, నాయుడి మురళీలను అభినందించడం జరిగింది.

# హిమచల్‌లో కాంగ్రెస్ ఏర్పాటుపై హర్షం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హిమచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు, రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జువ్వాడి నర్సింగరావుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పర్యటన చేయనున్నట్లు తెలిపారు. హిమచల్ ప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం శేఖర్, అందే మారుతి, అబ్దుల్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఆది శ్రీనివాస్‌ను తంగళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, తంగళపల్లి సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల నరసింగం, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మధుకర్, మండల కిసాన్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, పాల్గొన్నారు.

## మహాసభలకు ఏర్పాట్లు

*చిట్యాల,10, డిసెంబర్,ప్రభాతవార్త:*



చిట్యాలలో ఈ నెల 11,12 తేదీలలో జరుగనున్న సిఐటియు జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు జిట్ట నగేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసుల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శనివారం కనకదుర్గ సెంటర్‌లో ప్రధాన రహ దారుల వద్ద ఫ్లెక్సీలు, తోరణాలు, జెండాలతు ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లావ్యాప్తంగా వివిద ఉధ్యమాలకు నాయకత్వం వహించిన 400 మంది ప్రతినిధులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ స్వాగత సన్నాహ కార్యక్రమంలో సిఐటియు, వివిద సంఘాల ప్రజా సంఘాల నాయకులు సాగర్ల యాదయ్య, యల్లంల వీరయ్య, జోగ శ్రీకాంత్, వడ్డేపల్లి శంకర్, గండమల శీను, జిట్లా శ్రీధర్ కుమార్; వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేరేపల్లికి ఎమ్మెల్యే చిరుమర్తి రాక

*చిట్యాల రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మండలంలోని పేరేపల్లి గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమెమ్మల్యే చిరుమర్తి లింగయ్య నేడు రానున్నట్లు ఎంపిపి కొలను సునీత వెంకటేవ్‌గౌడ్ ఆదివారం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలు గ్రామంలో అంగన్ వాడీ కేంద్ర భవనం, ఈదమ్మ గుడి నిర్మాణ పనులకు శంఖు స్థాపనలు, అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## బీసీలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడాలి

*మునగాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

బీసీలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని జాతీయం చేయాలన్నారు, పెండి ంగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు విడుదల చేయాలన్నారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బిసి రాజ్యాన్ని ఏలడంలో మాత్రం వెనుకబడి ఉన్నారన్నారు. బీసీలు ఇప్పటికైనా చైతన్యమై రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇంటర్వ్యూలు నిర్వహించి నాలుగు లక్షల మందిని ఎంపిక చేశారని, వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సహాయం అందించాలన్నారు. దళిత బంధు, రైతుబంధు, గిరిజన బంధు మాదిరిగా బీసీ బంధు పథకాలు రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న జనగణనలో కులగణన చేపట్టి దేశంలో ఏ కులం వారు ఎంత మంది ఉన్నారో స్పష్టమైన లెక్కలు తీసి జనాభా దామాషా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కోల ఉపేందర్, చింతకాయల నాగరాజు, కోలా ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భాదిత కుటుంబాలకు బియ్యం పంపిణీ

*మునగాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



గత నెల 12వ తేదీన 65వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు విశ్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం 7.50 క్వింటాళ్ల బియ్యాన్ని గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ చేతుల మీదుగా భాదిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా మరో 20 మందికిపైగా గాయపడడం చాలా భాదాకరమని విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శాఖమూడి అప్పారావు అన్నారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఉద్యోగులు ప్రతాప్‌రెడ్డి, కొప్పుల వెంకటనర్సింహారెడ్డి, జెట్టి రామిరెడ్డి, ఒరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు. భాధిత కుటుం బాలను ఆదుకున్న వారందరికీ సర్పంచ్ ఉపేందర్ ధన్యవాదాలు తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు

**... పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన**

**.... శాసనమండలి చైర్మన్ గుత్తా ,ఎమ్మెల్యే చిరుమర్తి,**

*చిట్యాల,10, డిసెంబర్,ప్రభాతవార్త:*



అన్నివర్గాల ప్రజలకు అభివృద్ధి పలాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు పేర్కొన్నారు. పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు వారు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందనిఅన్నారు. శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అన్నివార్గల ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమే అని , దేశంలోని ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారని అన్నారు. ఐటి శాఖ మంత్రి సహకారంతో చిట్యాల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చచేసుకున్నామని తెలిపారు. కొద్ది రోజుల్లో ఉదయ సముద్రం పనులు పూర్తి అవుతాయని తెలిపారు. కెసిఆర్ నాయకత్వం రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపిపి కొలను సునీత వెంకటేష్, జెడ్‌పిటిసి సుంకరి ధనమ్మ, మార్కెట్ డైరెక్టర్లు , మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదతరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పంచాయితీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన గ్రామ బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డితో పాటు మరో 14 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం బాలల హక్కులు, బాల్య వివాహాలు అరికట్టాలని, పిల్లలను పోషకాహార లోపాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని, గ్రామంలోని బడి ఈడు పిల్లలంతా బడికి వెళ్లేలా చూడాలని, లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే ఫిర్యాధు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సిద్దివీర సోమయ్య, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, ఆశా కార్యకర్త పుష్పలత, ప్రధానో పాధ్యాయురాలు దేవపాల, సాగర్ల వెంకన్న, ఆవుల పూజిత, రూపని లావణ్య, బోయ సైదులు, కోరబోయిన హేమలత, పాకాల నర్సింహ, రాంబాబు, సాగర్ల లింగయ్య, వరికుప్పల శేఖర్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికునికి రూ. 2 లక్షలు పరిహారం చెల్లించాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



గాయపడిన గీత కారి ్మకునికి రూ. 2 లక్షల పరిహారం చెల్లించి ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనుగుల్ల అచ్చాలుగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన గీత కార్మికుడు మారగోని కృష్ణయ్య గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఆయన శనివారం భాదితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం గీత కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మామిడి హనుమంతు, మండల నాయకులు బొడిగె అంజయ్యగౌడ్, గురిజ భిక్షం, చీకూరి జంగయ్య, గురిజ లింగయ్య, మారగోని లింగస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో టాస్క్ తరగతులు ముగింపు

*కోదాడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. టాస్క్ ట్రెయినర్ రాకేష్ మాట్లాడుతూ మూడవ సంవత్సరం సిఎస్ఈ విభాగ విద్యార్థులకు ప్రోగ్రామింగ్ ఎస్సెంటియాలా ఇన్ పైథాన్, జావా, సీ లాంగ్వేజ్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ టాస్క్ క్లాసులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల్లో సులభంగా ఉద్యోగాలు పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్, అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్ పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

*మునగాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిర్రా సైదులు, ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు, నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీని ఆవిర్భావం సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రణబోతు వెంకటరెడ్డి, గట్టు వెంకటేశ్వర్లు, మొలుగూరి పాపయ్య, కోట మంగయ్య, పాపయ్య, జోగయ్య, కోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ టెస్టులో ఎస్‌పిఆర్ విద్యార్థుల ప్రభంజనం

*నల్లగొండటౌన్,10,డిసెంబర్,ప్రభాతవార్త:*

ఇటీవల నల్లగొండలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో పశ్చిమ గోదావరిజిల్లా రామమ చంద్రాపురం వారు నిర్వహించిన రామానుజన్ ఫైనల్ టెస్ట్‌లో స్థానిక విటి కాలనీలోగల ఎస్‌పి ఆర్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఇందులో ఎస్,శ్రీచరణ్(6వ తరగతి),డి. భువన్ సాయిరామ్ :(7వతరగతి) జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో, శ్రీనిథి(7వతరగతి) జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతులను సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బి. కన్నయ్య గౌడ్ తెలిపారు.వారిని పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, విజనరీ శ్రీపతిరెడ్డి, ఆకాడమిక్ డైరెక్టర్ సుందరి ,శివరామకృష్ణ, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

## ఆకట్టుకున్న యూత్ పార్లమెంట్

*సూర్యాపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



స్థానికంగా ఉన్న చివ్వెంల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం రీజనల్ స్థాయి యూత్ పార్లమెంట్, మోడ్రన్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ హెచ్. అరుణ కుమారి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే సమాజంలో నెలకొన్న రుగ్మతలు, ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కోవచ్చాన్నరు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, విద్యా రంగాలలో నైపుణ్యం కనబరచాలన్నారు. రీజనల్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. యూత్ పార్లమెంట్‌లో స్పీకర్, ప్రధాన మంత్రి, మంత్రుల పోస్టులకు ఆయా పాఠశాలల విద్యార్థులు చక్కగా వ్యవహరించి నైపుణ్యాలను ప్రదర్శించారు. యూత్ పార్లమెంట్, మన్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జి అజీజ్, ప్రిన్సిపాల్ పుండరీకాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామ మాస కళ్యాణం

*కోదాడ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక గుంటి రఘునాథస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామ జన్మదిన పునర్వసు నక్షత్రం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నల్లా చక్రవర్తుల రాఘవాచార్యులు, నల్లడిగ కృష్ణమాచార్యుల వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.

## నేడు అయ్యప్పగురుస్వాములకు ఆధ్యాత్మిక సేవా పురస్కారము

*కట్టంగూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని శ్రీసాయి మణికంఠ దేవాలయంలో ఈనెల 11వ తేదీన 18వ పడి పూర్తి చేసిన అయ్యప్ప గురుస్వాములకు ఆధ్యాత్మిక సేవా పురస్కారము- రక్షా దండన ప్రధానోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కట్టంగూర్ శ్రీసాయి మణికంట దేవాలయం గురుస్వామి పూల స్వామి(వంగూరి లక్ష్మయ్య), హరిహర పుత్ర అయ్యప్ప సేవాసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట సోము, కోశాధికారి పి.కృష్ణమూర్తిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.

## విద్యుదాఘాతంతో 3క్వింటాళ్ల పత్తి దగ్ధం

*డిండి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

విద్యుదాఘాతంతో మూడు క్వింటాళ్ల పత్తి దగ్ధమైన సంఘటన మండలంలోని గోనబోయినపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మద్దెల నడిపి వెంకటయ్య ఇంట్లో విద్యుదాఘాతంతో ఇంట్లోవున్న దాదాపు మూడు క్వింటాళ్ల పత్తి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూలేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. నష్టం విలువ దాదాపు రూ.30వేల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

# నకిరేకల్ పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా

### ...... శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్,10,డిసెంబర్,ప్రభాతవార్త:*



నికిరేకల్ పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు చిరమర్తి లింగయ్య అన్నారు. పట్టణంలో శనివారం మార్నింగ్ వాక్‌లో ఆయన వివిద వర్గాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.అదేవిదంగా ప్రధాన రహదారులు,వంద పడకల ఆసుపత్రి పనులు, కాలంవారి కుంట సందరీకరణ తదితర పనులు ప్రారంభిస్తామని, ఇందుకు త్వరలో నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యంఅని, ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

*నకిరేకల్,10,డిసెంబర్,ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నకిరేకల్ లోని తాటికల్ గ్రామంలో గల అనాథ వృద్ధాశ్రమంలో శనివారం దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మోదిన్ పాషా మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఆర్‌సి సేవలను వినియోగించు కోవాలని అన్నారు. ఎక్క డైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించ బోమని ,బాధితుల పక్షాన నిలబడి పోరాడుతామని తెలిపారు.ఉపాధ్యక్షులు వెన్నమల్ల అంజ య్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండజిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఎటువంటి సమస్యలు వచ్చినా తమను సంప్రదించాలని కోరారు. మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి సమస్యల వచ్చినా వారి పక్షాన పోరాడు తామని, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యకమ్రంలో కోఆర్డినేటర్ తెలుగు మల్లా యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సద్దాం హుస్సేన్, మీడియా సెక్రటరీ బోద సుదాకర్ , వెల్ఫేర్ సెక్రటరీ బోగరి వెంకన , నల్లగొండ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ల వేణు కుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి బాబు,శాలిగౌరారం మండల అధ్యక్షులు అల్లే రాములు, మహిళా విభాగం జ్యోత్స్న, నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారులు వేమూరికి గౌరవ డాక్టరేట్

*మునగాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు ఆసియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రకటించినట్లు ఆసియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ కోఆర్డినేటర్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్‌జీవో ఫౌండర్, చైర్మన్, లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఒక ప్రకటనలో విషయాన్ని తెలిపారు. గత 15 ఏళ్లుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలందించినందుకు గాను, ఎనో న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోస ం నిత్యం పోరాటం చేస్తూ ఎన్నో సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకుని శ్రీ కోదండ రామస్వామి సేవా సమితి ద్వారా ఎంతో మంది వృద్దులు, వికలాంగులు, వితంతువులకు వస్త్రదాన కార్యక్రమం నిర్వహించడం, కరోనా సమయంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించడం, అన్యాక్రాంతం అవుతున్న దేవాలయ భూములను కాపాడడం తదితర సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గాను గౌరవ డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ నెల 21నే హైద్రాబాద్‌లో ఆయనకు డాక్టరేట్‌ను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి వార్షికోత్సవ పూజలు

*అనంతగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి 40వ వార్షికోత్సవ పూజలు ధ్వజారోహణ, గణపతి, మృత్యుంజయ, ఆయుష్, సుదర్శన హోమాలతో ప్రారంభమయ్యాయి. గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ తీర్థం వెంకటేష్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ రామకృష్ణమాచార్యులు, పండితులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్‌దేశ్‌పాండే, రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారుడు చంటి, జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, మహాలక్ష్మయ్య, జగిని ప్రసాద్, ముత్తినేని కోటేశ్వరరావు, యరసాని మన్మధకుమార్, స్వామి పుల్లయ్య, యరసాని రవి, గాదం శ్రీను, నారపరాజు వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ పూజల సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనంతగిరికి చెందిన సీనియర్ గురుస్వామి పందిరి వీరయ్యను రాష్ట్ర అధ్యక్షుడు నియమించి నియామక పత్రం అందజేశారు.

## మానవ హక్కులపై అవగాహన ఉండాలి

*నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్ మాట్లాడుతూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో స్వేచ్ఛగా జీవించాలంటే హక్కులను వినియోగించుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులను సక్రమంగా వినియోగించుకున్నప్పుడు అభివృద్ధి చెందవచ్చన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు. విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, ఉపేందర్‌రావు, లెక్చరర్ ఎ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యా రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

**- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో విద్యా సదస్సు ను మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పూర్తిగా ప్రైవేట్‌పరం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో 8 సం॥ల కాలంలోనే విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేదని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ ప్రమోషన్లు నిర్వహించడం లేదని 4 సం॥లుగా బదిలీలు జరపడం లేదని ముఖ్యమంత్రి విద్యాశాఖ వ్యవస్థపై ఏ ఒక్కరోజు కూడా సమావేశం నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యలో తిరోగమన విధానాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైసా శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కవిత, జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి, సోమ గోవర్ధన్, సదానందం, మహమూద్ అలీ, ఐలయ్య, బల్లాష్ట రమేష్, ఉప్పలయ్య, సువర్ణ, సైదులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## సిఐటియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

సిఐటియు జిల్లా 3వ మహాసభల్లో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంట ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రాజు, కోశాధికారిగా సమ్మెట రాజమౌళి, ఉపాధ్యక్షులు కందునూరి





శ్రీనివాస్, పోతుగంటి మల్లయ్య, గుగులోతు సరోజన, సహాయ కార్యద ర్శులుగా దుండి వీరన్న, కుమ్మరికుంట్ల నాగన్న, దండెబోయిన శ్రీశైలం, చింత మౌనికలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని, కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ సతీమణి మృతి

**- రాజవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కవిత, రాజకీయ నాయకులు**

**- వెడవెల్లి వెంకటమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న అభిమానులు**

*కురవి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన మాజీ శాసన మండలి సభ్యులు వెడవెల్లి వెంకట్ రెడ్డి సతీమణి వెంకటమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ శనివారం తెల్లవారు జామున హైద్రాబాద్‌లో వారి గృహములో గుండె పోటుతో మృతి చెందారు. స్వగ్రామమైన సీరోలు మండల కేంద్రంలోని తమ నివాసానికి తీసుకొని ప్రజలకు చివరి చూపు కోసం వెంకటమ్మ మృతదేహాన్ని ఉంచగా ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎంపీ కవితతో పాటు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఇతర ప్రజా సంఘాలు, కుల సంఘాల రాజకీయ ప్రముఖులు సీరోలు గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారుడైన బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జరిగిన వెంకటమ్మ అంతిమ యాత్రలో ప్రజలు పాల్గొని తన అభిమాన నాయకుని సతీమణి ఆఖరి సారిగా చూసి కన్నీరు మున్నీరయ్యారు.



## ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా బలరాంనాయక్

**రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*





కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించిన జాబితాలో తెంలగాణ ప్రదేశ్ కమిటి రాజకీయ వ్యవహారాల కమిటి, అదేవిదంగా ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యుడిగా కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్‌ను నియమించారు. రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని నియమిస్తూ శనివారం అదిష్టానం ప్రక టించింది. దీంతో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు అనందం వ్యక్తంచేశారు. జిల్లాకు సముచితస్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అనంతారంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ నాయిని రంజిత్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సూదగాని మురళి, పట్టణ యూత్ ఆటో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, సొసైటీ కమిటీ సభ్యులు బూర్ల ప్రభాకర్, రైతు కోఆర్డినేటర్ శేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెన్నారెడ్డి మురళీధర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, డా॥ భూక్యా మురళీనాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన జంటను ఆశీర్వదించిన జడ్పీచైర్మన్ పుట్ట మధు దంపతులు

*మంథని - ప్రభాతవార్త*

మంథని ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్-పద్మజ కుమార్తె అనూష-సాయికుమార్‌ల వివాహానిని శనివారం హాజరైన జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్ట శైలజ నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో వారు పాల్గొన్నారు. క్రిస్టియన్ సంప్రదాయంలో జరిగిన ఈ వివాహంలో పాల్గొని నూతన దంపతులను వివిధ చర్చిల ఫాస్టర్లతో పాటు వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పక్షాన నిరంతరం పోరాటాలు

**- అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాల బాట నిర్వహించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ కార్యాలయంలో ఈ నెల 15న తొర్రూరు పట్టణంలో జరిగే ఏఐకెఎంఎస్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులపై చేపట్టిన రైతు కూలీ ఉద్యమాలను సమీక్షించుకొని రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకన్న, కార్యదర్శి సక్రు, పుల్లన్న, బాబు, సాయిలు, ఉపేందర్, పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలను నడపొద్దు

*మరిపెడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనిచో అట్టి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణీకులను ఎక్కించవద్దన్నారు. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. ఒకవేళ నడిపినచో అట్టి వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. వారి వెంట పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాలను మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*గుండాల, డిసెంబర్ 10 (ప్రభాతవార్త :*



గుండాల మండలం సుద్దాల గ్రామాన్ని మండలంగా గుర్తించాలని ఆ గ్రామ అఖిలపక్షాల నాయకులు శనివారం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం నిమిత్తం సుద్దాల గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తే పరిసర గ్రామాల ప్రజలైన అనంతారం, తేర్యాల, వల్లెపాడు, పారుపల్లి, బ్రాహ్మణపల్లి, సీతారాంపురం గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు గూడ మదుసూదన్ గౌడ్, మదుసూదన్ గౌడ్, జంపాల సోమన్న, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త*




దళిత వికలాంగుడిపై విచక్షణ రహితంగా చెప్పుతో దాడి చేసిన అగ్రకుల అహంకార అధికార పార్టీకి చెందిన బాజకుంట సర్పంచ్ ఇంకా వారి కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట స్వామి .మండలంలోని బాజకుంట గ్రామంలో దళితులపై జరిగిన హేయమైన దాడిని నిరసిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని , దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని లేనిచో కార్చిచ్చులా ఉద్యమం మండుతూనే ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో కందుకూరి సోమన్న, బకరం శ్రీనివాస్, మేడి నర్సింహ్మా, పవదుల సైదులు, గోలి ఏదుకొండలు, పాలడుగు నాగార్జున అల్లె పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం

*జనగామ టౌన్, డిసెంబరు10 (ప్రభాతవార్త :*

విద్యార్థులకు తాను అండగా ఉంటానని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో శనివారం వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కులది నోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జెఎస్ఎఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్‌రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా సుల్తాన్‌రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్ర సాధన ద్వారా మన హక్కులు కాపాడుకో గలుగుతున్నామని, గ్రామాల్లో ఉన్న మూడాచారాలు ప్రాలద్రోలేది చదువుకున్న విద్యార్థులు మాత్రమే అని సూచించారు. జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు మంగళంపల్లి రాజు, జిల్లానాయకులు అనిల్‌చౌహాన్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ అనిత, అన్వేషన్, బింగి నర్సింహులు, అఫ్రోజ్ పాల్గొన్నారు.



## దేశ రాజకీల్లోనే ఎదురులేని పార్టీ బిఆర్ఎస్

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త :*



తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాలతో బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా రోల్ మోడల్‌గా కాబోతుందని భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమ పార్టీగా అవతరించి నేడు 8 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర పాలనతో ఎనలేని అభివృద్ది సాధించిన టిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీగా అవతరించి దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ఆరోగ్య శ్రీ, కెసిఆర్ కిట్లుతో పాటు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలస్తుందని అన్నారు.

## రజకులకు ఐదులక్షల బీమా ఇవ్వాలి

*పాలకుర్తి, డిసెంబరు10 (ప్రభాతవార్త :*



రజకులకు ఐదులక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి మోపెడ్ వాహనాలు కరెంటు, ఇస్త్రీపెట్టెను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని రజక వృత్తిదారుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో రజక సొసైటీ భవనంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ స్థలాలలో మోడ్రన్ దోబీగార్డ్‌లు నిర్మిస్తామని, ప్రభుత్వ ఆస్పత్రిలో, విద్యాసంస్థలలో హాస్టల్‌లో వృతినతపని రజకులకు ఇస్తామని ప్రభుత్వం నేటికి అమలు చేయాలని అన్నారు. అలాగే 50సంవత్సరాలు నిండిన ప్రతీ రజక వృత్తిదారునికి మూడువేల పెన్షన్ ఇవ్వాలని, రజకులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, డ్రై క్లినిక్ షాపులకు 500యూనిట్లు చేయాలని, ఎల్‌టీ 2నుంచి ఎల్‌టీ 4కు మార్చాలని కోరారు. కార్యక్రమంలో చిట్యాల ఎల్లయ్య, సోమయ్య, సంపత్, వెంకన్న, సురేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, లక్ష్మి, సోమయ్య పాల్గొన్నారు.

## ఆదర్శ ఆటోయూనియన్ డ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

*బచ్చన్నపేట, డిసెంబరు10 (ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని ఆదర్శ ఆటోయూనియన్ కాలనీలో సొంత ఇంటిస్థలం ఉన్నందున అదే స్థలంలో ఆటోడ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తిరాజు డిమాండ్‌చేశారు. శనివారం రోజున బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఆదర్శ ఆటోయూనియన్ సమావేశంకు బొలుగుల లక్ష్మణ్ అధ్యక్షత వహించగా రాపర్తి రాజు మాట్లాడారు. సమావేశానికి ముందు నూతనంగా నిర్మించుకున్న ఆటోయూనియన్ గద్దెపై సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఆదర్శ ఆటోయూనియన్ సభ్యులు చిట్టి రూపంలో ఏర్పాటు చేసుకుని సొంత ఇంటిస్థలం ఉన్నవారికి మూడులక్షల రూపాయలు ఇంటినిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని ఆటో కార్మికులకు అమలు చేయాలని వారు కోరారు. సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సీఐటీయు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, మండల కన్వీనర్ అన్నెబోయిన రాజు, ఆటోయూనియన్ మాజీ అధ్యక్షులు పస్తం ఐలయ్య, సందెల లక్ష్మణ్, మినులాపురం కనకయ్య, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను ఆదుకోవాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త*

మండలంలోని నక్కలపల్లి గ్రామంలోని గద్దగూటిబాయిలో శుక్రవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడు గద్దగూటి రామకృష్ణ(32) మృతి చెందడం పట్ల అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య తమ సంతాపాన్ని తెలిపారు.రామకృష్ణ మృతితో రోడ్డునపడ్డ అతని కుటుంబానికి ప్రభుత్వం నుండి అభించే అన్ని ప్రయోజనాలను అందించి ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు10 (ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండుసంవత్సరాల కాలంపాటు పొడిగిస్తూ సిఎం కేసిఆర్ ఇటీవల నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ శుభసందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా పల్లారాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండేళ్లు పొడిగించినందుకు గాను సిఎం కేసిఆర్‌కు ఎమ్మెల్యేరాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుతున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు10 (ప్రభాతవార్త :*



మండలంలోని తాటికొండ గ్రామంలో ఆరవ వార్డులోని మారపాక చంద్రయ్య అనారోగ్యకారణాలతో శుక్రవారం మృతిచెందాడు. ఈసందర్భంగా శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అలాగే గ్రామంలో ఎవరు మృతిచెందిన తక్షణ ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేస్తు వైస్ ఎంపీపీ తన మానవత్వాన్ని చాటుతున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు మారపాక రేణుక, గ్రామపెద్దలు మారపాక సాయిలు, బానాల యాదయ్య, పల్లె యాదగిరి, బొంగూరి యాదగిరి, మారపాక రామచందరన, ప్రభాకర్, జోజి, బాణాల సమ్మయ్య, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సిఎం రిలిఫ్ ఫండ్

### -ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

*మెట్‌పల్లి - (ప్రభాతవార్త :*

ఆపదలో ఉన్న వారికి సిఎం రిలిఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కరోనా సమయంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్న పట్టణానికి చెందిన జావిద్ సిఎం రిలిఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రెండు లక్షల రూ.ల చెక్కును ఎమ్మెల్యే జావిద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సిఎం రిలిఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు.

## కిసాన్ జోన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ జోన్‌ను శనివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిసాన్ జోన్ ప్రొప్రయిటర్లు పుప్పాల శ్రీనివాస్, వంగాల శ్రీనివాస్ మాట్లాడుతూ కిసాన్ జోన్ నందు రైతులకు అవసరమైన పంపుసెట్లు, డోన్లు పంపులు, పిల్లర్స్ రైతులకు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని రైతులందరూ ఈ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన రేట్లకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ మారగోని భవాని గణేష్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శస్త్ర పాఠశాలలో శస్త్ర ఏటాష 2022 సందడి



*నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

పట్టణంలోని ఆర్టీసి కాలనీలో గల శస్త్ర పాఠశాలలో శస్త్ర ఏటాష - 2022 వేడుకలను శనివారం పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ షోతో పాటు మెహందీ, నాటక ప్రదర్శనలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాఠశాల బాల బాలికలు ప్రదర్శించిన ఆటపాటలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లింగయ్య, ప్రిన్సిపాల్ చిన్నయ్యచౌదరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

### అర్హత సాధించిన 569 మంది అభ్యర్థులు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

పోలీస్ దేహదారుఢ్య పరీక్షలు జిల్లా కేంద్రంలో శనివారం మూడవ రోజు కొనసాగాయి. మూడవ రోజు 1000 మంది మహిళా అభ్యర్థులు పాల్గొనాల్సి ఉండగా 854 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 569 మంది మహిళా అభ్యర్థులు అర్హత సాధించగా మిగతా వారంతా ఎక్కువగా లాంగ్ జంప్‌లోనే విఫలమవుతున్నారు. ఎక్కువ మంది మహిలా అభ్యర్థులు రన్నింగ్‌పై దృష్టిసారించి లాంగ్ జంప్‌లో సరిగా సాధన చేయకపోవడంతో ఉద్యోగ సాధనలో వెనుకబడిపోతున్నామని పలువురు మహిలా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మహిళా అభ్యర్థులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో కూడా మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు కొనసాగుతాయని జిలా పోలీస్ అధికారులు తెలిపారు.



## స్వేచ్ఛ, సమానత్వం, మహిళల హక్కులకై పోరాడుదాం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

స్వేచ్ఛ, సమానత్వం, మహిళల హక్కుల సాధనకై పోరాడుదామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మానవ హక్కులు హరించబడుతున్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేదని, తమ సమస్యలపై పోరాడితే సంకెళ్లే గతి అన్నారు. మహిళల హక్కుల సాధనకై చెయ్యెత్తి పోరాడుదామని ఆమె పిలుపునిచ్చారు. నేడు దేశంలో తమకు ఇష్టమైన దుస్తులు ధరించే పరిస్థితి లేదని, తిండి, బట్టలపై, నడవడికపై తీవ్ర నిర్బంధాలు, ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడుదామన్నా మాట్లాడించలేని పరిస్థితి దాపురించిందన్నారు. బహుళజాతి కంపెనీలు పెట్టుబడిదారులు కుమ్మక్కై మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తూ అశ్లీలత, సోషల్ మీడియాలో విచ్చలవిడితనాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. మహిళా హక్కుల సాధనకై ఐక్య ఉద్యమాలతో పోరాడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా




జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిమ్మల పద్మ, జిట్ట సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్స్ తుమ్మల పద్మ, పాదూరు గోవర్ధన, భూతం అరుణ, జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి, సుల్తానా, గోలి వెంకటమ్మ, బొల్లేపల్లి మంజుల, లక్ష్మీదేవి, స్వరాజ్యం, అనిత, శ్రీవేణి, లత, శ్రీవేణి తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పటిష్టతకు ప్రభుత్వం కృషి చేయాలి

*మునుగోడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మానవ హక్కుల చట్టం పటిష్టతకు ప్రభుత్వం కృషి చేయాలని నల్లగొండ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి ఎ. జయరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కెజిబివిలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సులో అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి నల్లగొండ ఎ. జయరాజ్ , జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్ సెక్రటరీ దీప్తి, సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ఎల్ కార్తీక్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మానవ హక్కులు, ప్రాధాన్యత, చట్టబద్దత గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌరవం, స్వేచ్ఛ, అందరికీ న్యాయం ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ మావన హక్కుల అంశంగా ఎంచుకోవడం జరిగిందని, వాటిని మనందరం గౌరవించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి ఆమోదించినందున దీని ప్రకారం జాతి, రంగు, మతం, లింగ, భాష, రాజకీయ జాతీయ లేదా సామాజిక మూలం, ఆస్తి, పుట్టుక లేదా ఇతర హోదాలతో సంబంధం లేకుండా అందరూ సమానమేనని తెలిపారు. చట్టం ప్రకారం బాలలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పనిచేసే చోట యజమానులు కొట్టడం, తిట్టడం, అవమానించడం, స్వార్ధ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం, సరైన ఆహారం అందించకుండా ఉండడం, బాలల హక్కులను హరించడంగా పరిగణిస్తూ శిక్షార్హమైన నేరాలుగా ప్రకటించబడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఒ ంటరిగా తప్పిపోయిన, తీవ్ర అనారోగ్యంతో ఉన్న బాలలు చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1098 ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. ఆడపిల్లలకు అబార్షన్, చదువుకునే హక్కు, బాల్య వివాహాలు, చైల్డ్ ట్రాఫికింగ్, లైంగిక దాడులు, గృహ హింస మీద అవగాహన కల్పించారు. 14 స ంవత్సరాలలోపు పిల్లలను ఖచ్చితంగా




స్కూల్‌కు పంపాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సిన భాద్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ ఎస్ఐ సురేష్, కెజిబివి ఎస్‌వో టి. సంధ్యారాణి, జిల్లా లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా పూర్ణాహుతి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల శ్రీ కనకదుర్గ కాలనీ నందు అభయాంజనేయస్వామి దేవాలయ చతుర్ధ వార్షికోత్సవంలో భాగంగా శనివారం మూల విగ్రహ హోమాలు, మహాబలి, మహా పూర్ణాహుతి పురోహితులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు వర్కాల బాల్‌రెడ్డి, కున్‌రెడ్డి రాంరెడ్డిలు మాట్లాడుతూ సనాతన ఆగమ పద్దతిలో దేవాలయ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమని, దీనికి సహకరించిన కాలనీవాసులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కోశాధికారి మారం జగదీశ్వర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, వైదిక కార్యక్రమ నిర్వాహకులు తోటపల్లి ఆనంద్‌శర్మ, మారెడ్డి వెంకట్‌రెడ్డి, గోన కమలాకర్‌రావు, బండారు అంజయ్య, రాంబాబు, రామలింగయ్య, లింగయ్య, జ్యోతి, కమల తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలో అత్యంత విలువైన ఆగ్రోస్ భూములను కొంత మంది అధికారుల సహకారంతో అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని హైద్రాబాద్ రోడ్డులో గల సర్వే నెంబర్ 1498, 1506లో కోట్ల విలువైన ఆగ్రోస్ భూములను నామమాత్రమే రేట్లతో లీజుకు ఇస్తూ మిగతా భూమిని కబ్జా చేస్తున్నారని, ఇదంతా సంబంధిత అధికారుల పూర్తి సహకారంతోనే జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోనే అత్యంత విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంపై తీవ్రంగా ఖండించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని ఆక్రమించుకున్న భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## మత్స్య కార్మికుని మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

విద్యుత్ ఘాతానికి గురై మరణించిన మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి రామకృష్ణ మృతి పట్ల నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలు సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వారు రామకృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోస్టు మార్టం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట నక్కలపల్లి నాయకులు ఈద నర్సింహ్మా, చీనేటి సత్తయ్య తదితరులు ఉన్నారు.



# రైతుల సమస్యల పరిష్కారానికి సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాలి

## -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 10* ప్రభాతవార్త

ఈనెల 13 నుండి 16 వరకు కేరళలోని త్రిసూర్‌లో జరిగే అలిండియా రైతు మహాసభలు విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏరాప్టు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో 52శాతం జనాభా వ్యవసాయంపై అధారపడి జీవనం సాగిస్తున్నారని, వారిని అదుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. పెట్టుబడులకు తగిన దిగుబడి రాక దేశ వ్యాప్తంగా సుమారు 10వేల మంది రైతులు అత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి మహాసభల తరావ్వత బలమైన సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సిఎం కెసిఅర్ రైతు అజెండాతో బిఅర్ఎస్ ప్రారంభించడం స్వాగతించదగ్గదేనన్నారు. కేరళ తరహాలో బోనస్, భీమా, నష్టపరిహారం, సాగునీరు, విద్యుత్ తదితర ప్రత్యామ్నాయ విధానాలు ఉంటే తప్ప రైతుల అదరణ పొందలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ డబీ ఖకార్ మల్లేష్, రాంమూర్తి, పరశురామ్, పతాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి: రవినాయక్

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 10* ప్రభాతవార్త



ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటి సభ్యులు రవినాయక్ పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 13 నుండి 16 వరకు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని, దేశంలో బిజెపి తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యావిధానంపై బిజెపి విద్యా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న తీరుపై ఈ మహాసభల్లో చర్చించే వేదిక కాబోతుందన్నారు. దేశం నలుమూలల నుండి సుమారు 1000 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారని, ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడ్డ చదువుతూ పోరాడు చదువుకై పోరాడామని నినాదంతో నేటి నుండి నాటి వరకు విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యావ్యతిరేక విధానాల పట్ల రాజీ లేని పోరాటాలు చేసామన్నారు. ఖ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్, కిరణ్, జగన్, ఉపేందర్, మోహన్, తరుణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధువుడిగా పగడాల ముత్తు

*చింతపల్లి డిసెంబర్ 10* ప్రభాతవార్త



ఆపద వచ్చిందంటే తాను అండగా ఉంటానని ఆపద విషయం తెలిసిందే తడవుగా శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆపదలో ఉన్న వారికి ఆర్ధిక సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యాచారం మండలం మంతనగౌరెల్లి గ్రామానికి చెందిన కరంటోతు నర్సింహ తండ్రి సక్య ఇంటి నిర్మాణం కోసం పనులు చేస్తుండగా కింద జారిపడి తన రెండు చేతులు విరిగిపోయాయి. దీంతో వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబ విషయం తెలుసుకున్న పగడాల ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు వెంటనే ఆ కుటుంబాన్ని మాల్ విటినగర్‌లో గల కార్యాలయానికి పిలిపించి రూ.10 వేల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తు మాట్లాడుతూ తన తండ్రి పేర ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ అభాగ్యులకు, అనాధలకు, నిరుపేద విద్యార్ధులను ఆదుకునేందుకు తమ సొసైటీ పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అందించిన ఆర్ధిక సహాయానికి ఫౌండేషన్ చైర్మన్‌కు ముత్తుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి, పాపయ్య, మొగిలి కిషన్, శిరీష, లక్ష్మణ్ తదితరులున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*చింతపల్లి డిసెంబర్ 10* ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు వెళుతున్న నేనావత్ బాలునాయక్‌ను రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా కేటాయించడం హర్షించదగ్గ విషయమని పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు. నియామకం సందర్భంగా అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల గోవర్దన్, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, మాజీ జడ్‌పిటిసి హరినాయక్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ముచ్చర్ల యాదగిరి, దొంతం సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌యాదవ్, అంగిరేకుల నాగభూషణం, బులగోని జంగయ్యగౌడ్, దొంతం వెంకట నర్సింహారెడ్డి, ఉప్పు శ్రీశైలం, రవిశంకర్‌రెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, మునుకుంట్ల శేఖర్‌గౌడ్, ఎండి.కలీల్, పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.



## మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 10* ప్రభాతవార



మిర్యాలగూడను జిల్లాగా తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించాలని జిల్లా ఉద్యమంలో భాగంగా, జిల్లా సాధన ఉద్యమ నాయకులు సయ్యద్ ఫరూక్, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లుముదిరాజ్‌లు అన్నారు. స్థానికంగా పట్టణంలోని సిక్కులు జిల్లా ఏర్పాటు కొరకు సహకరించాలని, అంతే కాకుండా జిల్లా మద్దతు తెలుపుతూ ప్లేకార్డ్స్‌తో జై మిర్యాలగూడ జిల్లా నినాదాలు చేశారు. మిర్యాలగూడను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేయలేని పక్షంలో జిల్లాగా ఏర్పడేదాకా జిల్లా సాధన ఉద్యమం అగదన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికంటి వెంకటయ్య, రణదీర్‌సింగ్, అమరజీత్‌సింగ్, సంతోష్‌సింగ్, కూలవ్‌న్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటుతోనే సమగ్రాభివృద్ధి



*త్రిపురారం, డిసెంబర్ 10* ప్రభాతవార్త

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుతోనే ఈ ప్రాంత సమగ్రాభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకుడు మురళీయాదవ్ శనివారం అచార్యజయశంకర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు జిల్లా ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ప్రజల అకాంక్ష అని, జిల్లా ఏర్పాటుతో పారిశ్రామిక అభివృద్ధి, వరద కార్మికులకు ఉపాధి, ప్రకృతి వనరుల కేంద్ర బిందు తదితర ప్రయోజనాలు ఉన్నందున మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అందరూ సహకరించాలన్నారు. అయన వెంట నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, నాయుడు, విద్యార్థులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి

*చింతపల్లి డిసెంబర్ 10* ప్రభాతవార్త



చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన కాయితి శ్రీనివాసరెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు,వీరి వెంట టిఆర్ఎస్ నాయకులు తిరుమలి పాపయ్య, శ్రీను, కాయితి బుచ్చిరెడ్డి, జనార్ధన్‌రావు, జూలూరు శ్రీధర్, ఆంజనేయులు, రాజు, వి.వెంకటయ్య, కృష్ణ, జగదీష్, సోమలింగం, కొండల్‌యాదవ్ తదితరులున్నారు.

# మహా పడిపూజకు హాజరు కావాలని ఓబిసి కమిటి చైర్మన్ ఆచారికి ఆహ్వాన

*చింతపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఈనెల 18న హరిహర పుత్ర క్షేత్రమైన గొడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో గల శబరికొండపై ఈ నెల 18న అయ్యప్ప మహాపడి వేలాది మంది భక్తుల నడుమ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అఖిల భారత అయ్యప్ప సేవా సమితి, మాల్ గొడకొండ్ల ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబిసి కమిటి చైర్మన్ తండోజు ఆచారిని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డిని, యాచారం మాజీ జడ్‌పిటిసి రమేష్‌గౌడ్‌లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని ఈ మహాపడిపూజకు వీరితోపాటు మరికొంత మంది ముఖ్య నాయకులకు హాజరు కావాలని గురుస్వాములు ఫణిగిరి గోవర్ధన్ గురుస్వామి, జగతయ్య గురుస్వామి, జగనాచారి గురుస్వామి, మట్ట



జంగయ్యగౌడ్ గురుస్వామిలు కలిసి వారిని మహాపడి పూజకు ఆహ్వానించారు.

# వైభవంగా అయ్యప్ప పదునెట్టాంబడి పూజ

*బీబీనగర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

హరివరాసనం.. స్వామి విశ్వమోహనం.. శరనకీర్తణం.. స్వామి శక్తమానసం అంటూ కొండమడుగు గ్రామం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. కలియుగ ప్రత్యేక్ష దైవం హరిహరుల ముద్దుల తనయుడు అయ్యప్పస్వామి పదునెట్టాంబడి మహాపడి పూజ మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బండమీది శ్రీరాం గురుస్వామి పదునెట్టాంబడి మహా పడిపూజ శనివారం వైభవంగా జరిగింది. ఈ పూజలో భాగంగా మొదటగా గణపతి పూజ, సుబ్రమణ్యాస్వామి పూజ, అయ ్యప్పస్వామి పంచామృతాలతో అబిషేకం, పసుపు, కుంకుమ, చందన బస్మాభిషేకం, వివిద పండ్ల, పూలాభిషేకం, తదుపరి పడి పాఠలతో పడిపూజ నిర్వహించారు. ఈ పూజలో గురుస్వాములు బర్ల అంజనేయులు, ఎన్‌విడి నాగేశ్వర్‌రావు, విద్యాసాగర్, రాజమల్లేశ్, వెంకటేశ్ ఆద్వర ్యంలో అద్బుతంగా జరిగింది. పూజలో భాగంగా శ్రీరాం గురుస్వామిని పల్లకీలో సేవలో ముంచెత్తారు.ఈ పూజాది కాలంలో అయ్యప్ప భక్తి సంకీర్తనలు ఆలకిస్తూ శరనుగోషలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఈ పూజకు అయ్యప్పస్వాములతో పాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాం గురుస్వామిని స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం బంగారు ఖంకనంతో సత్కరించారు. అదేవిధంగా



సన్నిదానం స్వాములు సైతం బంగారు ఖంకనం తొడిగి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కడెం లతా రాజేశ్వర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఘట్కేసర్ మాజి ఎంపిపి బండారు శ్రీనివాస్ గౌడ్, మాజి జెడ్పిటిసి పెంటయ్య, మాజి సర్పంచ్ సుర్వి రేణు గౌడ్, మాజి ఎంపిటిసి ఖడెం చంద్రశేఖర్, దేశస్థాన కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు చింతల సుదర్శన్‌రెడ్డి, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, కురిమిల్ల కృష్ణారెడ్డి, గురుస్వాములు ఇస్తారి, అంజయ ్య, రవి, వెంకటేశ్, సాయి, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు

## రైల్వే గేట్ సమస్య పరిష్కరించండి

*భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న రైల్వే గేట్ సమస్యలను పరిష్కంచాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆద్వర్యంలో శనివారం అర్బర్ కాలనీ గేట్ వద్ద దీక్ష నిర్వహించారు. అర్బన్ కాలనీలో దాదాపు 4 వేల నివాస గృహాలు ఉన్నాయని వారు పట్టణంలోకి రావాలంటే రైల్వే గేట్ దాటి రావాలిని అందుకు గంటల తరబడి అక్కడ వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అంబులెన్సులు, గర్భిణీ స్త్రీలకు, స్కూల్ విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర ఇబ్బందులుక గురవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి, హుస్నాబాద్ అండర్ బ్రిడ్జ్ నుండి అర్బన్ కాలనీకి రోడ్డు వేయించి అర్బన్ కాలనీ ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనియడల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆద్వర్యంలో పెద్దఎత్తున్న ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆమెర్, మైనార్టీ అధ్యక్షులు వాహెద్, నాయకులు శివశంకర్, ఉమేష్, సోహైల్, రేవంత్,వెంకట్, కిట్టు, కోటి తదితరులు పాల్గొన్నారు. సంఘీభావం తెలిపినవారు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్, కొడారి వెంకటేశ్, రావుల రాజు, ఇంతియాజ్, భాస్కర్ నాయక్, హమీద్ పాషా, గుజ్జ లింగం, స్థానికులు నర్సింగ్‌రావు, గణేష్, వెంకటేశ్, లక్ష్మి నర్సింహ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోత్నక్ ప్రమోద్‌కుమార్

*భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*



అఖిల భారత కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నూతన కమిటీని శనివారం ప్రకటించారు. భువనగిరి పట్టణానికి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ మణికంఠాగూర్, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కందూరు జీనారెడ్డికి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తంకుమార్‌రెడ్డికి, బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కల్పించిన అవకాశాన్ని మరింత బాధ్యతగా నిర్వర్తిస్తానని, రాష్ట్రంలో రాహుల్‌గాంధి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, జిల్లాలో పార్టీకి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

## కుక్కల దాడిలో గొర్రెల మృతి

*బీబీనగర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన మిరాల కిష్టయ్యకు చెందిన 17 గొర్రెలను శుక్రవారం రాత్రి కుక్కల దాడిలో మృతిచెందినట్లు బాధితుడు తెలిపారు. సమాచారం తెలుసుకున్న గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షులు సోంరమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖడెం అశోక్, బాల్‌రాజు, పంజాల రమేష్, పోచయ్య, బీరప్ప, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీలపై హింస వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

*భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*




నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు 16 రోజుల పాటు బాలికల హింస వ్యతిరేక దినోత్సవం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సఖి మరియు గృహ హింస చట్టం అవగాహన కోసం పనిచేస్తున్న సార్ఫ్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రామిలా, లావన్‌య, బట్టు రాంచంద్రయ్య, శ్రీదేవి, రామ, బర్రె సుదర్శన్, మంజుల, వరలక్ష్మి, సుమలత, సుహాస తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవ పంక ప్రారంభించిన తంగళ్లపల్లి



*భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

ఉర్సు ఉత్సవాల సందర్భంగా జామలే బహర్ ధర్గా పంకాను పిసిసి డిలిగేట్ అధ్యక్షులు తంగళ్లపల్లి రవికుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని కొనియాడారు. ఉర్సు ఉత్సవాలు మత సామరస్యంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటి సభ్యులు సిద్దిక్, పప్పు, జలీల్, ఔన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ది ఇన్స్టిట్యూట్ 3వ వార్షికోత్సవాలు




*భువనగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలో స్థానిక ఎస్ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో శనివారం విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్టాన్ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్తల శ్రీనివాస్, సీనియర్ కామర్స్ అద్యాపకులు దొమ్మటి సత్యనారాయణ, శ్రీసాయికృప డిగ్రీ అండ్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.యాకూబ్‌బాబా, ఇన్స్టిట్యూట్ మెంటర్ రవి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకై ఆలోచించి భువనగిరి పట్టణంలో సిద్ది ఇన్స్టిట్యూట్‌ను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ నందు, భోగ మహేందర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేనివెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: బిజెపి సీనియర్ నాయకులు పెన్‌పహాడ్ మండల మాజీ అధ్యక్షులు నాగుల పాటి అన్నారం గ్రామానికి చెందిన పశ్య జైహింద్ రెడ్డి (68) పార్టీకి చేసిన సేవలు మరువనేనివని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. జెహింద్ రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందగా శనివారం ఆయన స్వగృహానికి విచ్చేసి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి కన్నీటి పర్యతమై ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ జైహింద్ రెడ్డి మొదటి నుంచి క్రమశిక్షణ కలిగిన పార్టీ నాయకుడిగా పనిచేశారని ఎన్అన్నారం గ్రామంలో సర్పంచ్‌ని గెలిపించడంలో వారిది కీలక పాత్రని సర్పంచులు పార్టీ మారిన కార్యకర్తలకు అండగా నిలబడ్డారని వ్యక్తిగతంగా పార్టీ పరంగా జైహింద్ రెడ్డి కుటుంబాన్ని మరచిపోమని తన సేవలను గుర్తుంచుకుంటామని, వారి కుటుంబానికి



మనోధైర్యాన్ని కల్పించవలసిందిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో మండల అధ్యక్షులు పోకల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు తుక్కాని మన్మధ రెడ్డి, సంధ్యాల సైదులు, గార్లపాటి మమతారెడ్డి ,బూర మల్సూర్ గౌడ్, పందిరి రామ్ రెడ్డి, వెన్న శశిధర్ రెడ్డి, బిట్టు నాగరాజు, రాపర్తి రాము, కొప్పుల క్రాంతి రెడ్డి, బోర రమేష్‌లు ఉన్నారు.

# మృతికి కారకులైన వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలి

మాజీమంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

నూతనకల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: టీకా వికటించి మృతికి కారకులైన వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలని మాజీ మంత్రి, పీసీసీ ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జిల్లా వైద్య ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ఎడవెల్లిలో టీకా వికటించి మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి మృతుడిపై చేపడుతున్న విచారణ వేగంగా చేయాలని అన్నారు వైద్యాధికారి 15 రోజుల్లో వచ్చే మెడికల్ రిపోర్టును బట్టి సిబ్బంది నిర్లక్ష్యం గానీ వైఫల్యంగానే ఉంటే వారి పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏఎన్ఎం మండల ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతో టీకాలు వేయడం తోనే మృతి చెందినట్లు ఆరోపించారు. బాలుడు మృతి చెంది వారం రోజులు దాటుతున్న ఎటువంటి విచారణ జరపకుండా ఎవరిపై చర్యలు తీసుకోకుండా ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు మండల సిబ్బందికి మద్దతు



తెలుపుతున్నట్లు అనుమాన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ముర్రు ప్రసాదరావు, దరిపల్లి వీరన్న,బయ్యా గంగయ్య, బొడ్డుపల్లి అంజయ్య, విద్యాసాగర్ రావు,పసుల అశోక్ యాదవ్, ఇరుగు కిరణ్, బంటు బద్రి, రాజలింగం, పగిళ్ల ఉపేందర్ రెడ్డి,కొరివి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అనైతికం

మద్దిరాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త: పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ నుండి సస్పెండ్ చేయడం అనైతికమని మండల పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఏర్పాటు చేసిన విలేకరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం విఫలయం చేస్తున్న నన్ను సస్పెండ్ చేయడం అనైతికం అన్నారు. పార్టీ కోసం నేను ఎన్నో విధాలుగా కృషిచేసి స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కొంతమంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలను చేర్పించడం నా తప్పు నన్ను ఎంపీ మనిషి అనడం ఎందుకని అన్నారు. నేను మదిరాల గ్రామానికి 80 స్ట్రీట్ లైట్లు రెండు సీసీ రోడ్లు వాటర్ ప్లాంట్ సీనియర్ ఎక్స్ ఎంపీటీసీ చామకూరి వెంకన్న చనిపోగా అతని కుటుంబానికి రెండు లక్షల రూపాయలు పెంచడం జరిగిందని 100 వాట్స్ ట్రాన్స్ఫార్మర్ ఇప్పించడం జరిగిందని గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక కుతంత్రాలు పని ఏ విధంగా బయటికి పంపించాలని నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. నేను ఎంపీ వర్గం అనుకుంటే దామోదర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నేను ఏ రోజు కూడా పార్టీ అభివృద్ధి



కృషి చేశానని తప్ప ఎటువంటిది లేదని కుల రాజకీయాలు ఎక్కువ విలువ ఇస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ముకుందాపురం మద్దిరాల చిన్నంలా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మండల పూజా మహోత్సవం

నల్లగొండ టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని రామగిరిలో గల శ్రీశ్రీ మణికంఠ స్వామి దేవస్థానం నందు శనివారం ఘనంగా మండల పూజా మహోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మణికంఠ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆలయ ప్రధాన గురుస్వామి నోముల శ్యామ్, ఆలయ చైర్మన్ కొలనుపాక రవికుమార్, కలిసన్ గురుస్వామి, అశోక్, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, కౌన్సిలర్లు శ్రీనివాస్, యామా కవిత దయాకర్, నాయకులు సంధినేని జనార్ధన్‌రావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా చలమల కృష్ణారెడ్డి

మునుగోడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా చలమల కృష్ణారెడ్డిని ఎఐసిసి ప్రకటించింది. తెలంగాణ పిసిసికి కొత్త కార్యవర్గంలో 84 మందిలో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కార్యకర్తలను, పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెం వాసి కృష్ణారెడ్డికి ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించి నట్లు ప్రకటించింది.



# నాగారం మండల వాసికి డాక్టరేట్

నాగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త: నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చింత నరసయ్య కుమారుడు చింత శేకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ అనుకున్నారు. ఆయన ప్రస్తుతం భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ గా విజయవాడలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ అండ్ టెక్నాలజీలో ఉద్యోగం సంపాదించి 25 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఎంటెక్ మరియు పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం గర్వించదగ్గ విషయమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ డాక్టరేట్ ను తన సోదరుడు కీర్తిశేషులు చింత అంజయ్యకు అంకిత మించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. శేఖర్ డాక్టరేట్ సాధించడంతో గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.



# మారుమూల తండాలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను గొట్టి పర్తి గ్రామ పంచాయతీ ఆవాసం సంధ్యా తండాలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నపర్తి జ్ఞాన సుందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి గ్రామంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లిగా, పనికి ఆహార పథకం ప్రవేటిన నేతగా. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం నుండి వచ్చిందని అన్నారు. ప్రధాన మంత్రి పదవిని చేపట్టమని కాంగ్రెస్ పార్టీ కోరిన తిరస్కరించిన గొప్ప నేత చివరికి తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయమని కోరిన తిరస్కరించిన రాజనీతి కల్గినేతఅనీ వర్ణించారు. నేటికీ తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. తండాలలో నెలకొన్న మౌలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానొతు రవిచంద్రన్, ఆంగోతు నందు, ఆంగోతు శివ , సానియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:



ప్రపంచ శాంతి దూత యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని డబ్ల్యూ ఎంఇ సంస్థ డైరెక్టర్ పి .జాన్ మార్క్ అన్నారు. శ నివారం మండల పరిధిలోని అ నంతారం గ్రామంలో మామిడి ప్రవీణ్ ,నవీన్ ధనమ్మ కుటుంబ సభ్యులు సహకారంతో పేద వితంతువులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు వాక్య సందేశం జాన్ మార్క్ ప్రకటిస్తూ లోక రక్షకుడు ఏసు క్రీస్తు మాత్రమే అని ఆయనే మార్గము, సత్యము, జీవము ,అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంఘ సేవకులు కిషన్ ప్రశాంతి ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, పాస్టర్లు బాలపాషా, సీమోను, రూబేను ,ఏలియా ,రాజు, సామ్యూల్ జాన్, పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జీవనానికి అయ్యప్ప స్వామి మాలధారణ వరం

### ఆరోగ్యానికి ఆత్మవిశ్వాసానికి అయ్యప్ప మాల ధారణ దివ్య ఔషధం

### మహా పడిపూజ మహోత్సవంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మోతె, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

ఆధ్యాత్మిక జీవనానికి అయ్యప్ప స్వామి మాలధారణ వరం లాంటిదని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు శనివారం మోతె మండలంలోని సర్వారం గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్సు మాల్సూర్ గారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప మాల ఆధారణతో ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అన్నారు. ఆధ్యాత్మిక సేవలో ఉండడంతో నైతిక విలువలతో పాటు సమాజ శ్రేయస్సు పెరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి





ఆశీస్సులతో మలధారుణుల దీక్షలు విజయవంతం కావాలన్నారు. లోక కళ్యాణం కోసం హరిహరసుతుడు అయ్యప్ప స్వామి కఠినమైన దీక్షలు చేశారని చెప్పారు. నిత్య పూజలతో ,మిత ఆహారంతో, కఠినమైన దీక్షలు చేయాలని కోరారు. స్వాములకు అన్నదానాలు చేయడం పుణ్యకార్యం అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున స్వాములు పాల్గొని పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, సర్పంచి ఇంద్రరా పురుషోత్తం, ఎంపిటిసి మేకల ఉపేంద్ర శ్రీనివాస్, సర్పంచుల పోరం అధ్యక్షులు నరసింహారావు,టిఆర్ఎస్ నాయకులు మిక్కిలినేని సతీష్, రాంకోటి, మాజీ సర్పంచ్లు గురు కృష్ణ, బాలాజీ,టిఆర్ఎస్ నాయకులు,అయ్యప్ప భక్తులు, పాల్గొన్నారు.

# కొమురయ్య విగ్రహావిష్కరణ సభకు వేలాది తరలి రావాలి

### మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య

*ఆలేరు టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో 11న జరిగే రఘునాథ్‌పురం రోడ్డు ఆవరణంలో కంస్య దిడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు సభకు వేలాదిక తరలిరావాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ గుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య అన్నారు. శనివారం స్థానిక దిడ్డి కొమురయ్య సభ ప్రాణంగం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గం నుండి అన్ని గ్రామాలలో కురుమ సంఘం అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి ల తో కరపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. 11.00 గంటలకు దుర్గామాత ఆలయం నుండి సభ ప్రాణంగం వరకు ర్యాలీ నిర్వహిస్తామని, అనంతరం విగ్రహావిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏ పి ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, హాజరవుతారని, తెలిపారు. కురుమలు కులస్తులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, జుకంటి రవీందర్, జెల్లీ నర్సింహులు, దయ్యాల సంపత్, పత్తి వెంకటేష్,పేరపు రాములు, జుకంటి అనిల్, ఉపేష్,ఎగ్గిడి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

*తుంగతుర్తి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

విద్యుత్తు ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గుంపుల యాకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్తు ఆర్టిజన్ల ఐక్య కార్యాచరణ నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం సూర్యాపేట. తుంగతుర్తి సెక్షన్ విద్యుత్ ఆర్టిజన్ల జేపీసీ ట్రాన్స్కో మరియు ఎస్పీడీసీఎల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ముసి గుంపుల యాకయ్య, ఉపాధ్యక్షులుగా బానోతు వెంకన్న, సలహాదారులుగా కాగితోజు విజయమోహన్, కార్యదర్శిగా బి కమలాకర్, కోశాధికారిగా ఏ మల్లేశం, సహాయ కార్యదర్శిగా గోపగాని సైదులులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు తనకు ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు



తెలిపారు. రానున్న రోజుల్లో ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యుత్ ఆర్టిజన్లు పాల్గొనడం జరిగింది.

## ఆపద కాలంలో ఆపద్బాంధవుడు కేసీఆర్

*తుంగతుర్తి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ఆపద కాలంలో ఉన్న వారికి సహాయం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటుతో పేదలకు మేలు జరుగుతుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గానుగుబండ గ్రామానికి చెందిన అండెం ఉమా కుటుంబానికి 16500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను పంపిణీ చేసి మాట్లాడారు ఈ కార్యక్రమం లొ టిఆర్ఎస్ నాయకులు గుండాగాని రాములుగౌడ్, సర్పంచ్ నల్లు రాంచేంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, గుండాగాని దుర్గయ్య, గోపగాని శ్రీనివాస్, ఎలాబోయిన బిక్షం పాల్గొన్నారు.

## జీవితానికి భరోసా ప్రమాద బీమా

*తుంగతుర్తి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*




ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెలుగు పెళ్లి గ్రామంలో శనివారం పోస్టల్ ప్రమాద బీమా పాలసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులకు పోస్టల్ ప్రమాద బీమా పాలసీని అందించారు. దీనితో సభ్యులందరికీ జీవితానికి భరోసా కల్పించిన వాణి శ్రీకాంత్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పోతరాజు సురేష్, కొండ వెంకన్న, కటకం సతీష్, అంబటి ప్రసన్న, అభిలాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

*ఆలేరు టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత మహాసభల జయప్రదం చేయాలనీ ఎస్ప్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. శనివారం పట్టణంలో వ్యాపార సముదాయాల వద్ద విరాళాలు సేకరిస్తూ, అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 13 నుండి 16 వరకు ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు ఉస్మానియా క్యాంపస్‌లో జరగనున్నాయని వ్యాపారస్తులు సాధారణ ప్రజలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాలకు అనేకమంది స్వచ్ఛందంగా సహకారం చేస్తున్నారని చేశారు. వారితో మేము మాట్లాడుతున్నప్పుడు ఎస్ఎఫ్ఐ భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు ఉపాధ్యక్షులు కంతి విక్రమ్,సాయిని కళ్యాణ్ డి. చందు, నాగరాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సభ స్థలం పరిశీలన చేసిన ఎమ్మెల్యే

*ఆలేరు టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగే కొమురయ్య విగ్రహావిష్కరణకు సభకు తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా శనివారంఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సభ ప్రాణంగమును స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం లో కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్ , విగ్రహ కమిటీ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు పేరపు రాములు, జుకంటి అనిల్, పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు పత్తి వెంకటేష్,దయ్యాల సంపత్, మోర్తాల రమణ రెడ్డి, చిన్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర్వులు జారీ చేసిన గొంగిడి సునీత

*ఆలేరు టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ఆలేరు ఆత్మ కమిటీ, అగ్రికల్చర్, టెక్నాలజీ, మేనేజ్మెంట్ ఏజెన్సీ కమిటీ చైర్మన్గా గొర్ల కాపరుల సంఘం, ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ మండల కేంద్రానికి చెందిన, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి న రసింహులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యు రాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రకటన విడుదల చేశారు. రెండు సంవత్సరాల పాటు ఆత్మ కార్యక్రమాలు రూపొందించుట, అమలు చేయుట వ్యవసాయ అనుబంధ శాఖలలో కలిసి పని చేయుట జరుగుతుంది. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను అమలు చేస్తూ, శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.